నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నల్లగొండ
ఆదివారం | సెప్టెంబర్ 24, 2023 | www.navatelangana.com

## సీఎంఆర్ఎఫ్ పేదలకు ఆర్థిక భరోసా

**నవతెలంగాణ-నకిరేకల్**

ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తుందని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. శనివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో మండలంలోని కడపర్తి గ్రామానికి చెందిన కడారి సౌమ్యకు రూ. 4 లక్షల ఎల్ఓసి, ఓ గోడు గ్రామానికి చెందిన ఎం. శైలజకు రూ. రెండు లక్షలు, తాటికల్ గ్రామానికి చెందిన బి విజయ్ కు రూ. 30 వేలు, చందుపట్ల గ్రామానికి చెందిన డి. రవీందర్ రెడ్డి కి రూ. 15 వేలు విలువచేసే సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## 'భోజనంలో నాణ్యత పాటించాలి'

**నవతెలంగాణ-దామరచర్ల**




ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు వీరన్న నాయక్ డిమాండ్ చేశారు. మండలం కమిటీ ఆధ్వర్యంలో దామరచర్ల ప్రభుత్వ పాఠశాలలో శనివారం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు నాణ్యతమైన మధ్యాహ్న భోజనం అందించకపోవడం చాలా బాధాకరమన్నారు. మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించాలని డిమాండ్ చేశారు. లేదంటే విద్యార్థులతో కలిసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ పాఠశాలలో మూత్రశాలలు, మరుగుదొడ్లను మెరుగు పరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో మానస, శ్రీ హర్షిని, పావని, శివాని నరసింహ, శివ, అంజి, మహేష్, నిఖిల్, చంటి, తదితరులు పాల్గొన్నారు.



## కనీస వేతన చట్టాన్ని సవరించాలి

- వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి నారి ఐలయ్య

**నవతెలంగాణ-కట్టంగూర్**

కనీస వేతన చట్టాన్ని సవరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నారి ఐలయ్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కనీస వేతన చట్టం జీవో 79 ని సవరించి రోజువారి కనీస కూలి 600 కు పెంచాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం తహసీల్దారుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నారి ఐలయ్య మాట్లాడారు. పెరుగుతున్న నిత్యావసరల వస్తువుల ధరలకు అనుగుణంగా కనీస వేతనం నెలకు 18 వేల రూపాయల ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం సమానపనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. గ్రామీణ ప్రాంతాలలో ఎక్కువ శాతం వ్యవసాయం ఆధారంగా కూలీలు పనిచేస్తున్నారని వారికి రోజువారి వేతనం 600 ఇచ్చే విధంగా ప్రభుత్వం జీవో 79 ని సవరించాలన్నారు. రెవిన్యూ సిబ్బంది ఇట్టి విషయంపై గ్రామాలలో అవగాహన కల్పించాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు, మండల అధ్యక్షులు ఇటికాల సురేందర్, మోసంగి సైదమ్మ, బొడ్డుపల్లి శ్రీను పొడిచేటి స్వరూప తదితరులున్నారు.

## అంతర్గత రోడ్ల నిర్మాణానికి కృషి

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్

**నవతెలంగాణ-దేవరకొండ**



దేవరకండ పట్టణంలో అంతర్గత రోడ్ల నిర్మణానికి కృషి చేస్తానని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ తెలిపారు. శనివారం దేవరకొండ పట్టణంలోని ఫారెస్ట్ కార్యాలయం నుండి పర్వత రావు చెరువు వరకు రూ.6.50కోట్లతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దేవరకొండ మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహ, వైస్ చైర్మన్ రహత్ అలి, స్థానిక కౌన్సిలర్ పొన్నబొయిన భుదేవిసైదులు, మహ్మమద్ రైస్, కమిషనర్ వెంకటయ్య, ఏఈ రాజు,పల్లేపు అశోక్,పున్న శ్రీనివాస్, పగిడిమర్రి రఘురాములు,బొడ్డుపల్లీ కృష్ణ, రమవత్ తులిసిరమ్, రామవత్ లాలు నాయక్,ఆదిత్య, పొట్ట మదు, అంజయ్య, వెంకటయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 142 రద్దు చేయాలి

**నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్**

వైద్య శాఖలో పోస్టులను రద్దు చేసే జీవో నెంబర్ 142 రద్దు చేయాలని టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు శ్రవణ్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ ఫోరమ్ ఉద్యోగుల ఆధ్వర్యంలో జీవోను రద్దు చేయాలని కోరుతూ శనివారం టీఎన్జీఎస్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టిఎన్జీఎస్ జిల్లా అధ్యక్షుడు శ్రవణ్ కుమార్ మాట్లాడారు. వైద్య శాఖ తీసుకున్న నిర్ణయాన్ని టీఎన్జీవోస్ యూనియన్ వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం పునర్ పరిశీలన చేయాలని కోరారు. జీవో నెంబర్ 142 ను పునః సమీక్షించాలని, ఉద్యోగ సంఘాల అభిప్రాయాలను స్వీకరించాలని అప్పటిదాకా జీవోను నిలిపివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగిళ్ల మురళి,జిల్లా ఉపాధ్యక్షులు జె. శేఖర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు అనురాధ, ఫోరం కార్యదర్శి నజీర్, యూసుఫ్ వెంకటిరెడ్డి పద్మ తదితరులు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

**నవతెలంగాణ-నకిరేకల్**

నకిరేకల్ పట్టణంలోని 12వ వార్డు చెందిన మల్లెబోయిన నాగయ్య అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు రూ. 20 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. 17వ వార్డు చెందిన వంటే పాక పెద్ద సుందరయ్య అనారోగ్యంతో మృతిచెందగా మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**సీసీ రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన**

పట్టణంలోని తిప్పర్తి రోడ్డులో రూ. 2.70 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరాగాంధీ సెంటర్ నుండి చీమలగడ్డ ఫ్లైఓవర్ వరకు సిసి రోడ్డు నిర్మాణ పనులు మొదలయ్యాయని, త్వరలో పూర్తవుతాయని పేర్కొన్నారు. ఆయన వెంట మునిసిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్ తో పాటు బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## 'ప్రజాసేవ కోసం పనిచేస్తా'

**నవతెలంగాణ-నకిరేకల్**

పదవులు ఉన్నా లేకపోయినా ప్రజాసేవ కోసం పనిచేస్తానని ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి గంగాధరరావు పేర్కొన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన భర్త బచ్చుపల్లి గంగాధర్ రావు స్థాపించిన బీజీఆర్ ఫౌండేషన్ తరపున ప్రజలకు సేవ చేస్తానన్నారు. అధికారులు నిష్పక్షపాతంగా పనిచేసినప్పుడే ప్రజలకు లబ్ధి చేకూరుతుందన్నారు. ప్రజా ప్రతినిధులు బెదిరించినంత మాత్రాన అధికారులు బెదరవద్దని హితవు పలికారు. మండల స్థాయి ప్రజా ప్రతినిధులను నియోజకవర్గ స్థాయి ప్రజా ప్రతినిధులు బెదిరించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో అండాలు తోపాటు వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## యాదవ సంఘం భవనానికి శంకుస్థాపన

**నవతెలంగాణ-చిట్యాలటౌన్**

చిట్యాల పట్టణ కేంద్రంలో రూ.10లక్షల వ్యయంతో నిర్మించనున్న యదవ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి శనివారం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శంకుస్థాపన చేసి మాట్లాడారు. అనంతరం గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా చిట్యాల పట్టణ కేంద్రంలో నెలకొల్పిన పలు వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆది మల్లయ్య, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య ,పి ఎస్‌సీవైస్ చైర్మన్ మెండే సైదులు, కౌన్సిలర్స్ బెల్లి సత్తయ్య, రేముడాల లింగస్వామి, గుండెబోయిన సైదులు, సాగర్ల గోవర్ధన్, జిట్టా చంద్రకాంత్, శీల సత్యనారాయణ, ఆవుల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# మట్టి ఖర్చులతో సరి పెడితే ఊరుకోం

- ప్రభుత్వానికి నిద్ర లేకుండా చేసిన ఘనత ఈ సమ్మెదే
- మంత్రి మాటలన్నీ పచ్చి అబద్ధాలు
- సమస్యలు పరిష్కారం అయ్యేవరకు సమ్మె ఆపేది లేదు
- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి


నల్లగొండ కలెక్టరేట్

**నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్**

బలం.. బలగం.. ప్రభుత్వ యంత్రాంగం.. ఉంది. ఏదైనా చేయవచ్చని ముఖ్యమంత్రి కేసీఆర్ అనుకుంటున్నారు. ఆయనకు అనుభవం తక్కువ అంగన్వాడీల సత్తా ఏంటో తెలవదు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు, కాంగ్రెస్ పార్టీకి బాగా తెలుసు.. అంగన్వాడీల సమస్యలను సామరస్యంగా పరిష్కరించకుంటే వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తామని, మట్టి ఖర్చులతో సరిపెడితే ఊరుకునేది లేదని..తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అంగన్వాడీ ఉద్యోగుల జేఏసీ చైర్మెన్ పీ.జయలక్ష్మి రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.
సమస్యలు పరిష్కరించాలని జిల్లా కేంద్రంలోని సీడీపీఓ కార్యాలయం ఎదుట అంగన్వాడీ ఉద్యోగులు చేస్తున్న సమ్మె శనివారానికి 13వ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెలో ఆమె పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో తెలంగాణ రాకముందు ఏ పోరాటం జరిగిందో.. నేడు అంగన్వాడీలు చేస్తున్న పోరాటం అదే స్థాయిలో ఉందని రాష్ట్రవ్యాప్తంగా సమ్మెపై చర్చ జరుగుతుందన్నారు. ప్రభుత్వ యంత్రాంగానికి నిద్ర లేకుండా చేస్తున్న సమ్మెగా అంగన్వాడీ ఉద్యోగుల సమ్మె చరిత్రలో నిలిచిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధ ధోరణిలో సమ్మెకు ఆటంకాలు కల్పించే విధంగా చర్యలు చేపడుతున్న అంగన్వాడీ ఉద్యోగులు ఎక్కడ వెనుకడుగు వేయకుండా ఢీ అంటే ఢీ అనే విధంగా కేసీఆర్‌కు సవాల్ విసురుతున్న పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. రాష్ట్రం ఏర్పాటు కాకముందు అనేక విషయాలలో హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ నేడు వాటిని పూర్తిగా విస్మరించాలని విమర్శించారు. అంగన్వాడీలు వర్కర్లు కాదని టీచర్లు అని పేర్కొన్న కేసీఆర్ వారి సమస్యలను పరిష్కరించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని, స్వరాష్ట్రంలో కూడా అంగన్వాడీ ఉద్యోగులు తిరిగి వెనక్కి చూసుకుంటే చాలీచాలని వేతనాలతో పూర్వ పరిస్థితిలోనే ఉన్నారని ఆవేదన చెందారు. మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడే మాటలు పచ్చి అబద్దాలని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో కనీసం సుప్రీంకోర్టు తీర్పును కూడా అమలు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. శాంతియుతంగా సమ్మె చేస్తున్న కూడా పోలీసులతో పోరాటం ఆపాలని చూస్తున్నారని మండిపడ్డారు. అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగలగొట్టిన అధికారులు అంగన్వాడి ఉద్యోగులు చేసే ప్రతి పనిని చేయాలని డిమాండ్ చేశారు. ఇదే విషయాన్ని అధికారుల ముందు పెడితే తాము చేయలేమని పేర్కొన్నట్లు చెప్పారు. కేవలం ఫోటోల కోసమే తాళాలు పగలగొట్టారు తప్ప అంగన్వాడీలు చేసే పనులను అధికారులు చేయలేరనిస్పష్టం చేశారు. తాళాలు పగలగొట్టిన వారిపై


హాలియా

ఇప్పటికే కేసులు పెట్టామని తెలిపారు. తాళాలు పగలగొట్టి తెలంగాణ ప్రభుత్వంలో 48 ఏళ్ల అంగన్వాడీ ఉద్యోగుల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్రతికున్నప్పుడు కనీస వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఉంటే చనిపోయాక టీచర్లకు 20,000 ఆయాలకు 10,000 రూపాయలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించడం సిగ్గుచేటని విమర్శించారు. అంగన్వాడీల ఉద్యోగాల విషయంలో తప్పు చేసింది ప్రభుత్వమేనని ఆ తప్పును సరిదిద్దుకోవాలని డిమాండ్ చేశారు. సమ్మె చేస్తున్న నాయకులను కాదని మంత్రి చర్చలు జరిపితే చలో హైదరాబాద్, చలో ప్రగతి భవన్ కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరించారు.

**టీఎన్జీఓ నాయకులారా భజనలు ఆపండి**
**తుమ్మల వీరారెడ్డి**

కొంతమంది టీఎన్జీఓ నాయకులు సంఘాల పేరుతో అంగన్వాడీ ఉద్యోగుల మధ్య చిచ్చుపెట్టి సమ్మెలో పాల్గొనకుండా చేస్తున్నారని, ఇకనైనా ప్రభుత్వానికి చేస్తున్న భజనను ఆపాలనని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి అన్నారు. ఉద్యోగులలో పోరాటాలు చేయాలనే స్ఫూర్తి ఉన్న ఉద్యోగ సంఘాల నాయకులు


మిర్యాలగూడ

ప్రభుత్వాలకు భజన చేయడం సిగ్గుచేటు అని విమర్శించారు. గౌరవ వేతనాలపై చేస్తున్న అంగన్వాడీ టీచర్లు తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ల సభ్యులు ఎలా అవుతారో చెప్పాలన్నారు. నల్లగొండ జిల్లాలో 24వ తేదీన లబ్దిదారుల నుండి ప్రజల నుండి సమ్మెకు మద్దతుగా సంతకాల సేకరణ చేయాలని, 25 తేదీన మండల, పట్టణ కేంద్రాలలో రాస్తారోకులు ఒక గంట పాటుచేయాలని, 26 న నియోజకవర్గ కేంద్రాలలో కార్మిక ఉద్యోగ సంఘాలతో నిరసనలు, 27 న వినాయక దేవుళ్లకు వినతి పత్రాలు ఇచ్చి ఉద్యోగుల పట్ల కేసీఆర్‌కు మంచి బుద్ధి ప్రసాదించాలని కోరుకోవాలని, 29 న లబ్దిదారులు, పిల్లల మద్దతుతో నిరసనలు చేపట్టాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి. సలీం, జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పొడిచెట్టి నాగమణి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కే.విజయలక్ష్మి, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి, గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పోతేపాక వినోద్ కుమార్, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, పోలే సత్యనారాయణ, సలివోజు సైదాచారి, అంగన్వాడీ యూనియన్ ప్రాజెక్టు నాయకురాలు ప్రమీల, ప్రకృతాంబ, యాదమ్మ విజయ, మంగ, భారతి, రేణుక, కళ్యాణి, సునీత, సరిత తదితరులు పాల్గొన్నారు.

**మిర్యాలగూడ** :48 ఏళ్లుగా సేవలందిస్తున్నాం.. వచ్చిన జీతంలో సగం మీటింగులు, రిపోర్టులు, ఖర్చులకే సరిపోతుంది. వచ్చే అరకొర జీతంతో ఎలా బతకాలి... అందరి సమస్యలు పరిష్కరిస్తున్న ప్రభుత్వం మా సమస్యలు ఎందుకు పరిష్కరించడం లేదు.. మేమేం పాపం చేశాం... మాకెందుకు జీతం పెంచరు... ఎన్నాళ్లు కనీస వేతనం లేకుండా బతకాలి... సౌకర్యాలు, కనీస వేతనం తప్పనిసరిగా కల్పించాలి. తాడో పేడో తేల్చుకునేంతవరకు సమ్మె చేస్తామని తెలంగాణ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి అన్నారు. సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీలు చేపట్టిన సమ్మె శనివారం 13వ రోజుకు చేరుకుంది.


నార్కట్‌పల్లి

సమ్మెలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి, జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణతో కలిసి ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, జిల్లా నాయకులు తిరుపతి రామ్మూర్తి, దయానంద్, రొండి శ్రీను, ఏఐటీయూసీ నాయకులు బంటు వెంకటేశ్వర్లు, సయ్యద్, అంగన్వాడీ యూనియన్ నాయకులు బొందు పార్వతి, మల్లీశ్వరి, రాధాబాయి, ప్రమీల, నిర్మల, అరుణ, లక్ష్మీ, వజ్రమ్మ, రాణి తదితరులు పాల్గొన్నారు.

**హాలియా** : అంగన్వాడీ టీచర్లు, ఆయాల సమస్యలు పరిష్కారమయ్యేంతవరకు ప్రభుత్వాలు ఎన్ని కుట్రలు చేసి నిర్బంధాలు ప్రయోగించిన కేసులు పెట్టి జైల్లో వేసిన తగ్గేదే లేదని ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీ. జయలక్ష్మి, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి టీచర్లు ఆయాలు చేపట్టిన 25 సమయం 13వ రోజు హాలియా ప్రాజెక్టు సమ్మె శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రభుత్వం ఇకనైనా పంతాలకు పోకుండా తక్షణమే చర్చ జరపాలని లేనిచో ఇతర ప్రజా సంఘాల మద్దతుతో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నాగమణి, పార్వతి, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అవుతా సైదులు, జిల్లా నాయకులు అంబటి మన్నెమ్మ, యాదమ్మ, శాంత, రజిత ఎల్లమ్మ, నీల, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

**కొండమల్లేపల్లి** : తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి అంగన్వాడిని ఉద్యోగులందర పర్మినెంట్ చేయాలని సిబిటియు రాష్ట్ర జేఏసీ చైర్మన్ జయలక్ష్మి, సిబిటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డిలు అన్నారు. శనివారం కొండమల్లేపల్లి పట్టణంలో అంగన్వాడీ సిబ్బంది చేపట్టిన సమ్మెలో వారు పాల్గొని మాట్లారు. ఈ కార్యక్రమంలో అసంఘం జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య, నాగరాజు, బిజిలింగయ్య, బుడిగ ట వెంకటేష్, కొండమల్లేపల్లి ప్రాజెక్టు చైర్మన్ పరిపూర్ణ, కళ్యాణి, నిర్మల, అలివేలు ,తదితరులు పాల్గొన్నారు.

**కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి**
**వ్యకాస రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య**

**నార్కట్‌పల్లి** : అంగన్వాడి లకు కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని,రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి టీచర్స్ ఆయాలు చేస్తున్న నిరవధిక సమ్మెకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సంపూర్ణ మద్దతు తెలుపుతుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య తెలియజేశారు. శనివారం రోజున , నార్కట్ పల్లి మండల కేంద్రంలో గత 13 రోజులుగా చేస్తున్న ధర్నాలో పాల్గొని సంపూర్ణ మద్దతును తెలియజేశారు. ధర్నాను ఉద్దేశించి నారిఐలయ్య మాట్లాడారు. వెంటనే చర్చలకు పిలిచి అంగన్‌వాడీల న్యాయమైన సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బొజ్జ చిన్న వెంకులు, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయన్న, అంగన్వాడీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

**నకిరేకల్** : అంగన్వాడీ టీచర్స్, ఆయాలు చేస్తున్న నిరవధిక సమ్మెకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సంపూర్ణ మద్దతు తెలుపుతుందని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య పేర్కొన్నారు. శనివారం నకిరేకల్ లో అంగన్వాడి టీచర్లు చేస్తున్న సమ్మె కు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బొజ్జ చిన్న


నకిరేకల్

వెంకులు, సిఐటియు నాయకులు వంటపాక వెంకటేశ్వర్లు, అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ నాయకులు సిహెచ్ జయమ్మ, శోభ, సుభాషిని, అరుణ, మంగమ్మ, లక్ష్మి, నాగమణి, లలిత, రమణ పాల్గొన్నారు.

**చండూరు** : అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్‌ని పర్మినెంట్ చేయాలని, కనీస వేతనాలు రూ 26 వేలు ఇవ్వాలని, అదనపు పని భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ, ఏఐటీయూ ఆధ్వర్యంలో అంగన్వాడీ ఉద్యోగుల సమ్మె 13వ రోజు ర్యాలీ నిర్వహించి, వినాయక దేవుళ్లకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకులు జెర్రిపోతుల ధనుంజయగౌడ్, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు దోటి వెంకన్నలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కేదారి, బరిగేల రమణమ్మ, నాగమణి, తారక, రాజేశ్వరి, శోభ, జగదీశ్వరి, జ్యోతి, వనజాత, ఉష, పద్మ సునీత, పి.సునీత, విజయనిర్మల తదితరులు పాల్గొన్నారు.

**దేవరకొండ** : అంగన్వాడీల సమ్మె పై రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ తప్పుడు ప్రచారం ఆపాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు నూనె రామస్వామి అన్నారు. దేవరకొండలో జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో 13 వ రోజు శనివారం అంగన్ వాడీల సమ్మెలో బాగంగా దేవరకొండలో బారీ ర్యాలీ నిర్వహించి, ఆర్డీఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవేందర్‌రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కోశాధికారిజే .వెంకట్ రాములు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు వణం రాధిక, అరుణ, నాగమణి, శాంతా బాయి, మణమ్మ, స్వప్న, ప్రభావతి,సుజాత,విజయ, చేంద్రకల, ఎల్లమ్మ,లావణ్య,,బగ్యమ్మ ,జ్యోతీ,గోపిక, విజయ కుమారి, రాజమణి తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్పీఎస్సీకి గ్రూప్ వన్ నిర్వహించే సామర్థ్యం ఉందా..?

- గ్రూప్ వన్ ప్రిలిమ్స్ పరీక్షను రద్దు చేసిన హైకోర్టు
- తిరిగి పరీక్ష నిర్వహించాలని ఆదేశం
- గతంలో పేపర్ లీకేజీ కారణంగా..నేడు బయోమెట్రిక్ తీసుకోని కారణంగా పరీక్ష రద్దు
- జిల్లా నుండి పరీక్షకు హాజరైన 11,414 అభ్యర్థులు

**నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్**

గ్రూప్ వన్ ప్రిలిమ్స్ పరీక్షను మరోసారి హైకోర్టు రద్దు చేసింది. దీంతో పరీక్ష రాసిన అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. గతంలో 2022 అక్టోబర్ 3న గ్రూప్ 1 పరీక్షను టీఎస్పీఎస్సీ నిర్వహించింది. కాగా పేపర్ లీకేజీ కారణంగా గతంలో పరీక్ష రద్దయింది. అయితే పేపర్ లీకేజీ పై విచారణ కొనసాగుతూ ఉండగానే తిరిగి గత జూన్ 11న టిఎస్పిఎస్సి పునర్ పరీక్షను నిర్వహించింది. మొదటిసారి పరీక్ష రద్దయిన సందర్భంలోనే ఆందోళన చెందిన అభ్యర్థులు టీఎస్పీఎస్సీ కమిషన్ ను మార్చు చేసిన అనంతరమే పరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు. అయితే ఇదేమి పట్టించుకోని ప్రభుత్వం తిరిగి పరీక్షను నిర్వహించింది. ఈసారైనా గ్రూప్ 1 పరీక్ష సజావుగా జరిగితే ఉద్యోగాలు పొందుతామని కలలు కన్న అభ్యర్థులకు నిరాశనే మిగిలింది. మొదటిసారి పేపర్ లీకేజీ కారణంగా పరీక్షను రద్దు అయితే ఈసారి బయోమెట్రిక్ తీసుకోలేదని, హాల్ టికెట్ నెంబర్ లేకుండానే పేపర్లను ఇచ్చారని కొందరు అభ్యర్థులు కోర్టును ఆశ్రయించారు. విచారణ చేపట్టిన హైకోర్టు శనివారం పరీక్షను రద్దు చేస్తున్నట్లు పేర్కొంది. దీంతో పరీక్ష రాసిన అభ్యర్థులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. అయితే టిఎస్పిఎస్సికి గ్రూప్ 1పరీక్ష నిర్వహించే సామర్థ్యం ఉందా అని అభ్యర్థులు మండిపడుతున్నారు. గతంలోనే కమిషన్ ను మార్చు చేసిన అనంతరమే పరీక్షను నిర్వహించాలని చెప్పిన ప్రభుత్వం పట్టించుకోలేదని, నిబంధనలు ఉన్నప్పటికీ బయోమెట్రిక్ తీసుకోకుండా పరీక్షను ఏవిధంగా నిర్వహించారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకు నిర్వహించిన ఏ పరీక్షను టిఎస్పిఎస్సి పారదర్శకంగా నిర్వహించలేదని ఆరోపిస్తున్నారు. తర్వాత వచ్చే పరీక్షలను కూడా సరిగ్గా నిర్వహిస్తారనే నమ్మకం లేదని పేర్కొంటున్నారు. ఇప్పటికైనా నూతన కమిషన్ ఏర్పాటు చేసిన అనంతరమే పారదర్శకంగా పరీక్షను నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు.

**11,414 మంది హాజరు...**

గత జూన్ 11న జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన గ్రూప్ వన్ ప్రిలిమ్స్ పరీక్షకు అధికారులు 51 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయగా 11,414 మంది అభ్యర్థులు హాజరయ్యారు. జిల్లా వ్యాప్తంగా 16,095 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కావలసి ఉండగా 11,414 మంది హాజరై 4681 మంది గైర్హాజరయ్యారు.

## క్రీడలు స్నేహాన్ని పెంపొందిస్తాయి

**నవతెలంగాణ-దేవరకొండ**

క్రీడలు స్నేహాన్ని పెంపొందిస్తాయని డి.ఎస్.పి గిరిబాబు అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి క్రీడా పోటీలు-2023 మహాత్మ జ్యోతి పూలే తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ విద్యా సంస్థల- బాలుర అండర్ -17 క్రీడా పోటీలు శనివారం ముగింపు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను పంపిణీ చేశారు. ఈ క్రీడా పోటీలను ఓవర్ ఆల్ ఛాంపియన్గా అనంతారం భువనగిరి జిల్లా పాఠశాల విద్యార్థులు గెలు పొందారు. ఈ కార్యక్రమంలో దిండి సీఐ సురేష్, ప్రిన్సిపాల్ రజిత, ఏఎస్ఓ పి .గోపాల కృష్ణ, ఏటీపీ సిహెచ్ సోమంజి ,డిప్యూటీ డబ్ల్యూటీ వెంకటరమణ ,జి .రమేష్, బి. రవి, రాజు ,సిహెచ్. భాస్కర్, బి. గణేష్ ,బ్రహ్మం, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్నిరంగాల్లోనూ రాణించాలి

**నవతెలంగాణ-నూతనకల్**

మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించి ముందుండాలని సర్పంచ్ చూడి లింగారెడ్డి అన్నారు.శనివారం మండలపరిధిలోని తాళ్ల సింగారం గ్రామంలో మహిళా సాధికారత అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ పురుషులతోపాటు మహిళలకు సమాన హెూదా అవకాశాలు కల్పించాలని, మహిళలు పురుషులతో పాటు అన్ని రంగాలలో రాణించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మరికంటి పరమేష్, పంచాయతీ కార్యదర్శి జి.సుధాకర్, ఐసీడీఎస్ సూపర్వైజర్, మహిళా సాధికారత కేంద్రం బృందం, సాంస్కృతిక కళాకారులు, అంగన్వాడీ టీచర్స్, ఆశావర్కర్లు, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

## సమీప గ్రామాభివృద్ధికి డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ రూ.45 లక్షల చేయూత

**నవతెలంగాణ-పాలకవీడు**

మండలంలోని భవానిపురం డెక్కన్ సిమెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యం, తమ సమీప గ్రామమైన రావిపహాడ్‌లో రూ.45 లక్షలతో మౌలిక వస్తువుల కల్పనకు శనివారం చేయూతనందించింది.కర్మాగారం వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసరాజు, జీఎం నాగమల్లేశ్వరరావులు గ్రామ సర్పంచ్ నంబూరు కృష్ణారెడ్డితో కలిసి గ్రామంలో సీసీరోడ్డు నిర్మాణపనులకు శంకుస్థాపన చేశారు.300 మీటర్ల రహదారి నిర్మాణం, సోలార్ విద్యుత్ స్తంభాల ఏర్పాటు, మరుగుదొడ్లు, బాడీ ఫ్రీజర్‌లతో పాటు, మరుగుదొడ్లు, సీసీ రోడ్లు,డ్రయినేజీల మరమ్మతులు చేయిస్తున్నట్టు తెలిపారు. తమ గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న ఫ్యాక్టరీ యజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సిమట లక్ష్మమ్మ, వార్డు సభ్యులు రామాంజనేయులు, మైడి సుందర్‌రావు, సంజీవరెడ్డి, బాలకృష్ణ, పగిడి వీరయ్య, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.





## ప్రజల ఆరోగ్యానికి భరోసా ఇచ్చేందుకే ఆయుష్మాన్ భవ

**నవతెలంగాణ-తుంగతుర్తి**

ప్రజల ఆరోగ్యానికి భరోసా ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ భవ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని వైద్య ఆరోగ్య శాఖ జిల్లా లెప్రసీ అధికారి డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు.శనివారం మండలకేంద్రంలోని ప్రభుత్వా స్పత్రిలోని ఆరోగ్య కేంద్రంలో కుష్టువ్యాధిపై అవగాహన కల్పిస్తూ రాగి రంగు, ఎరుపు రంగు, స్పర్శ లేని మచ్చలు ఉన్నవారికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.ఈనెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడ్తామన్నారు. అన్ని గ్రామాలలో విస్తృతంగా ఆరోగ్యమేళాలు నిర్వహించి రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్,కుష్టు, క్షయ, కామెర్లు ఇలా అన్ని రకాల జీవనశైలి వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి రోగులకు ఉచితంగా మందులు అందజేయడమే కాకుండా ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో డీపీఎంఏ థామస్, డీపీఎంఓఎస్ సురేష్‌కుమార్, హెచ్ఈఓ సముద్రాల సూరి, హెల్త్ అసిస్టెంట్లు భారతి, గాజుల సోమయ్య, యాదగిరి,చారి,ప్రసాద్, చొక్కయ్య తదితరులు పాల్గొన్నారు.



## విఘ్నేశ్వరస్వామి పూజలో మాజీ ఎమ్మెల్యే

**నవతెలంగాణ-హుజూర్‌నగర్**

పట్టణంలోని మూడవ వార్డులో శనివారం నిర్వహించిన విఘ్నేశ్వర స్వామి పూజా కార్యక్రమాల్లో కోదాడ మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పండుగలు స్నేహపూరిత వాతావరణాన్ని ఐకమత్యాన్ని పెంపొందిస్తాయన్నారు.నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్టు తెలిపారు.అన్నదాత కోతిలింగారెడ్డిని అభినందించారు ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు



## భక్తి శ్రద్ధలతో గణపతి నవరాత్రి ఉత్సవాలు

- 41 కిలోల భారీ లడ్డూను రూ.42 వేలకు దక్కించుకున్న ప్రసాద్‌రెడ్డి

**నవతెలంగాణ-కోదాడరూరల్**

ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధల మధ్య ప్రశాంత వాతావరణంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించుకోవాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. శనివారం పట్టణంలోని వర్తక సంఘం బజార్ లో క్యాన్వా సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నవరాత్రి ఉత్సవాల్లో ఎమ్మెల్యే పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి 41 కిలోల లడ్డూను రూ.42 వేలకు బీఆర్ఎస్ నాయకులు కాటంరెడ్డి ప్రసాద్‌రెడ్డి దక్కించుకున్నారు.అన్నదానం నిర్వహించారు. అనంతరం అసోసియేషన్ అధ్యక్షులు వీరారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ వెంపటి పద్మా మధుసూదన్, ఎంపీపీ చింతా కవితా రాధారెడ్డి, క్యాన్వాసింగ్ అసోసియేషన్ అధ్యక్షులు వీరారెడ్డి, సెక్రెటరీ కొత్త రాజు, ఉపాధ్యక్షులు ఆగిర్ మధు, జాయింట్ సెక్రటరీ శ్రీనివాసరెడ్డి, కోశాధికారి సతీష్, గట్ల కోటేశ్వరరావు, ఈదా నాగిరెడ్డి, చందు నాగేశ్వరరావు, గ్రంథాలయ చైర్మెన్ రహీం, తదితరులు పాల్గొన్నారు.

## 25న విద్యారంగ సమస్యలపై జిల్లా సదస్సు

**నవతెలంగాణ-హుజూర్‌నగర్**

ఈనెల 25వ తేదీన సూర్యాపేట పట్టణంలోని సాయి బాలాజీ ఫంక్షన్ హాల్‌లో పీడీఎస్‌యూ జిల్లా సదస్సు జరుగుతుందని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.చందర్‌రావు తెలిపారు.శనివారం స్థానిక జూనియర్ కళాశాలలో సదస్సుకు సంబంధించిన కరపత్రాన్ని ఆయన విడుదల చేసి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సుజాత,సైదమ్మ, జ్యోతి, స్వాతి,రాజేశ్వరి, హేమా పాల్గొన్నారు.

## పోస్టర్ ఆవిష్కరణ

**నవతెలంగాణ కోదాడరూరల్**

పట్టణంలోని నయానగర్ బాప్టిస్ట్ చర్చిలో అక్టోబర్ 2వ తారీఖున జరగబోయే స్త్రీల మహోత్సవ పండుగ గోడ పోస్టర్లను బాప్టిస్ట్ చర్చి పాస్టర్ రెవరెండ్ డాక్టర్ వి యేసయ్య ఆధ్వర్యంలో శనివారం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కోఆప్షన్‌సభ్యులు జానకి ఏసయ్య,కార్యక్రమంలో జిల్లా పిఆర్టియు అధ్యక్షులు బొల్లికొండ కోటయ్య, రాష్ట్ర గిరిజన ఉపాధ్యాయ సంఘం ఉపాధ్యక్షులు జగ్గునాయక్ , మేరెమ్మ, మౌనిక ,జ్యోతి ,సీతా, తబిత, ప్రవళిక, కోటి, సునీత, ద్రాక్షావల్లి ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని చిత్రపటానికి పాలాభిషేకం

**నవతెలంగాణ-తిరుమలగిరి**

మండలకేంద్రంలో శనివారం కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంటు ఉభయ సభల్లో ఆమోదింపజేసి మహిళా సాధికారితను కల్పించినందుకు మహిళా మోర్చా నాయకులు మహిళలు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధ్యక్షుడు కౌన్సిలర్ చిరబోయిన హనుమంత్ యాదవ్, మహిళా మోర్చా అధ్యక్షురాలు ఈదునూరు జ్యోతి, పసుపులేటి మంజులారెడ్డి, మూల రమాదేవి, ఈదునూరు ప్రమీల, బీజేపీ నాయకులు మేడబోయిన యాదగిరి, ఇమ్మడి వెంకటేశ్వర్లు, సుభాష్‌రెడ్డి, నిర్మల మల్లయ్య బోడ మల్లయ్య కొమ్ము నవీన్, అంకిరెడ్డి సురేష్‌రెడ్డి, రత్నాకర్ సోమనర్సమ్మ పాల్గొన్నారు.

## సంక్షేమపథకాలు అందించాలని నిరసన తెలిపితే తప్పేంటి?

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లునాగార్జున్‌రెడ్డి

**నవతెలంగాణ-అర్వపల్లి**

నిరుపేదల కందని పథకాల కోసం నిరసన తెలియజేసి రాస్తారోకో చేస్తే తప్పేమిటని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి అన్నారు. పోలీస్‌స్టేషన్ ఎదుట ఆయన విలేకర్లతో మాట్లాడారు. సీపీఐ(ఎం), న్యూడెమోక్రసీ, కాంగ్రెస్, బీజేపీ ఆధ్వర్యంలో మండలంలోని జాజిరెడ్డిగూడెం గ్రామంలో అర్హులైన నిరుపేదలకు దళితబంధు, బీసీబంధు, గృహలక్ష్మి పథకాలను ఏ ఒక్కరికి ఇవ్వలేదని వెంటనే ఇవ్వాలని కోరుతూ వాటిపై విచారణ నిర్వహించాలని గ్రామపంచాయతీ వద్ద నిరసన తెలిపారు.నిరసన తెలుపుతున్న మిత్రపక్షాల నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ కార్యకర్తలకే సంక్షేమ పథకాలను మండలంలో అందజేశారన్నారు. మాట్లాడుతూ అర్హులైన అందరికీ దళిత బంధు, బీసీబంధు, గృహలక్ష్మీ పథకం అమలు చేయాలని శాంతియుతంగా అంబేద్కర్ విగ్రహం నుండి గ్రామపంచాయతీ వరకు ర్యాలీగా వెళ్లి నిరసన తెలియజేసిన కాంగ్రెస్, న్యూడెమోక్రసీ, సీపీఐ(ఎం), బీజేపీ నాయకులను అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారన్నారు.గ్రామంలో అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందించకుండా బీఆర్ఎస్ నాయకులకు అందించడం దుర్మార్గమైన చర్య అన్నారు.రానున్న ఎన్నికల్లో కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దెదింపాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు అన్నపర్తి జ్ఞానసుందర్, న్యూడెమోక్రసీడివిజన్ నాయకులు పోలెబోయిన కిరణ్, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కడియం రామచంద్రయ్య,సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వజ్జె



శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, వెంపిటీసీ నర్సింగ నాగమ్మ శ్రీనివాస్, దాసరి సోమయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు శిగ నసిర్, నోముల నరేష్, బింగి కృష్ణ, మాధగాని రమేష్, ఎల్లమ్మకంటి యాదగిరి, మండల ప్రవీణ్, నర్సింగ కృష్ణమూర్తి,బింగి లింగమల్లు, న్యూడెమోక్రసీ గ్రామ కార్యదర్శి వడకల బయన్న, పోలెబోయిన మధుకర్, సునీత, సీపీఐ(ఎం) నాయకులు చెన్నబోయిన వీరయ్య, శిగశ్రీకాంత్, వెంకన్న, శ్రీను, పి.రవి, బీజేపీ నాయకులు కీర్తి వెంకన్న, బింగి రమేష్, బట్టమేకల రాంమల్లు, నాయకులు సూరు సైదులు, వల్లాలకోటి, బాబురావు, కుమార్, మేకల సత్యనారాయణ పాల్గొన్నారు.

## సెక్టోరల్ అధికారుల పాత్ర కీలకం

- సెక్టోరల్ అధికారులకు మొదటి శిక్షణ
- కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

**నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్**

జిల్లాలో వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో సెక్టోరల్ అధికారులు తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ యస్. వెంకట్రావ్ సూచించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సెక్టోరల్ అధికారులకు మొదటి దఫా ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమంలో ఎస్పీ రాజేంద్ర ప్రసాద్, అదనపు కలెక్టర్లు సీహెచ్. ప్రియాంక, ఏ. వెంకట్ రెడ్డిలతో కలిసి మాట్లాడారు.ఎన్నికల్లో సెక్టోరల్ అధికారులు విధులు , బాధ్యతలు కీలకమని నిబద్ధతతో సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. జిల్లాలో ఉన్న అన్ని పోలింగ్ కేంద్రాలలో మూడు పర్యాయాలు సందర్శించి మౌలిక వసతుల పరిశీలన చేసి సత్వర చర్యలకై నివేదికలు అందించాలన్నారు.వృద్ధులు,వికలాంగులకు ఎన్నికల సంఘం 12బీ ద్వారా పోస్టల్ బ్యాలెట్ ఓటు కల్పించిందని తెలిపారు.ఎస్ఎస్‌టీ,వీఎస్‌టీ, ఎఫ్ఎస్ అలాగే కమిటీల నిర్వహణ , ఎన్నికల విధి విధానాలపై సమీక్షించారు.గుర్తించిన సమస్యాత్మక పోలింగ్‌కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్, నెట్ వర్క్ కనెక్షన్, మైక్రోఅబ్జర్వర్ వీడియోగ్రఫీ ఉండాలన్నారు.శాంతిభద్రతల విషయంలో నిఘాతో పాటు పటిష్ట చర్యలు చేపట్టాలని సూచించారు. ఓటర్ స్వేచ్ఛగా ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చూడాలని సూచించారు. కొత్త పోలింగ్ కేంద్రాలకు కూడా రూట్ మ్యాప్ పొందుపరిచి తదుపరి చర్యలు చేపట్టాలని సూచించారు.సీవిజిల్ యాప్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని అలాగే



జిల్లా, రాష్ట్ర స్థాయి బోర్డర్ చెక్ పోస్టుల్లో పటిష్ట భద్రత ఏర్పాటు చేసి ప్రతి వాహనాన్ని తనిఖీలు చేపట్టాలని తెలిపారు.ఎస్పీ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో భాగంగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై పటిష్ట నిఘా ఉంచామన్నారు.శాంతి భద్రతల విషయంలో పోలీస్ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తదుపరి మాస్టర్ ట్రైనర్స్ శిక్షణ అందించారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట, కోదాడ,హుజూర్‌నగర్ ఆర్డీఓలు వీరబ్రహ్మాచారి, సూర్యనారాయణ, జగదీశ్వర్‌రెడ్డి, డీఎస్పీలు నాగభూషణం, రవి, డీఆర్డీఓ పీడీ కిరణ్ కుమార్, సీపీఓ వెంకటేశ్వర్లు,ఏడీఏ రామారావునాయక్, డీహెచ్ఓ శ్రీధర్, తహసీల్దార్లు, వివిధ శాఖల అధికారులు, మాస్టర్ ట్రైనర్స్ వి.రమేష్, టి.పరమేష్ తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

**నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్**

రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీలోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్న అర్హులైన వారిని పర్మినెంట్ చేయాలని తెలంగాణ రాష్ట్ర మున్సిపాలిటీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నెమ్మాది వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.శనివారం స్థానికంగా జరిగిన మున్సిపల్ కార్మికుల పట్టణ జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా 60 వేలమంది కాంట్రాక్టు,అవుట్‌సోర్సింగ్ కార్మికులు పని చేస్తున్నారని తెలిపారు.వారికి కేటగిరీలుగా విభజించి కనీస వేతనం రూ.26 వేలకు తగ్గకుండా ఇవ్వాలని కోరారు. ఎన్నో ఏండ్ల తరబడి మున్సిపల్ కార్మికులు పోరాడుతున్నా పరిష్కారం కాకపోవడం అన్యాయమన్నారు.ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీనివాస్, యూనియన్ నాయకులు ముత్తమ్మ, సైదులు, గోపి ,కుమారి, రమణ, రాములు, కాశీ,శ్రీను,యశోధ, మరియమ్మ, సంతోషం, గోవిందమ్మ పాల్గొన్నారు.





## అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో పుస్తకాల బహూకరణ

**నవతెలంగాణ-ఆత్మకూరుఎస్**

మండలంలోని కోటపహడ్ గ్రామం ప్రాథమిక పాఠశాలలో అక్షర ఫౌండేషన్ సూర్యాపేట వారి ఆధ్వర్యంలో తెలుగు,ఇంగ్లీష్,గణితం, సాంఘికశాస్త్రాలకు సంబంధించిన విలువైన పుస్తకాలను విద్యార్థులకు బహూకరించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం కె.కృష్ణయ్య, పీఎస్ హెచ్ఎం కె.వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు చిలక రమేష్, పుల్లయ్య, లింగయ, రమాకాంత్, రాణి పాల్గొన్నారు.

## డీఎస్సీ అభ్యర్థుల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలి

**నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్**

ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి,ప్రభుత్వ పాఠశాలలను రక్షించాలని పీడీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఆవుల నాగరాజు డిమాండ్ చేశారు.శనివారం సూర్యాపేటలోని జిల్లా గ్రంథాలయం నుండి ర్యాలీగా వెళ్ళి చౌరస్తా (పోస్ట్ ఆఫీస్) ముందు డీఎస్సీ అభ్యర్థులతో కలిసి పీడీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ హరీష్, చింత వెంకన్న, ఎడ్ల మహేష్,ఎస్.పరుశరామ్, జి.రజిత, సుధాకర్, ఎల్లన్న టీకునాయక్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ కార్యకర్తలకేనా సంక్షేమ పథకాలు?

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు

**నవతెలంగాణ-తిరుమలగిరి**

తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన దళితబంధు, బీసీబంధు, మైనార్టీబంధు,గృహలక్ష్మీ, డబుల్ బెడ్ రూమ్‌ఇండ్ల పథకాలను బీఆర్ఎస్ కార్యకర్తలకే ఇవ్వడం సరికాదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు విమర్శించారు.అర్హులకు సంక్షేమపథకాలు అందేలాచూడాలని



మోతెలో...

కోరుతూ శనివారం ఆపార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామసభలు నిర్వహించి అర్హులైన పేదలకు సంక్షేమపథకాలు వర్తింపజేయాలని కోరారు.గతంలో ప్రభుత్వాలు సంక్షేమ పథకాలు వస్తే గ్రామంలోని అన్ని పార్టీల పెద్దలందరూ కూర్చొని అర్హులైన నిరుపేదలను గుర్తించి వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింపజేసేవారన్నారు. అర్హులైన పేదలకు దక్కాల్సిన సంక్షేమ పథకాలను దొడ్డి దారిన బీఆర్ఎస్ కార్యకర్తలకు ఇచ్చే హక్కు ఎవరు కల్పించారని ప్రశ్నించారు.అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్‌కు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గుమ్మడవెల్లి ఉప్పలయ్య, మండల కమిటీ సభ్యులు కడారి లింగయ్య, మిట్టపల్లి లక్ష్మీ,నిర్మాల యాకయ్య,కటారు నర్సింహ,వనం సోమయ్య,మూల సత్తయ్య, దూపటి రాములు,తిపిరాల సోమయ్య, శ్రీనివాస్, ప్రకాశ్ పాల్గొన్నారు.

**మోతె:** తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన దళితబంధు, బీసీబంధు, మైనార్టీబంధు,గృహలక్ష్మీ, డబుల్ బెడ్ రూమ్‌ఇండ్ల పథకాలను బీఆర్ఎస్ కార్యకర్తలకే ఇవ్వడం సరికాదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు విమర్శించారు.అర్హులకు సంక్షేమపథకాలు అందేలాచూడాలని కోరుతూ శనివారం ఆపార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామసభలు నిర్వహించి అర్హులైన పేదలకు సంక్షేమపథకాలు వర్తింపజేయాలని కోరారు.గతంలో ప్రభుత్వాలు సంక్షేమ పథకాలు వస్తే గ్రామంలోని అన్ని పార్టీల పెద్దలందరూ కూర్చొని అర్హులైన నిరుపేదలను గుర్తించి వారికి ప్రభుత్వ సంక్షేమ



తిరుమలగిరిలో...

పథకాలను వర్తింపజేసేవారన్నారు. అర్హులైన పేదలకు దక్కాల్సిన సంక్షేమ పథకాలను దొడ్డి దారిన బీఆర్ఎస్ కార్యకర్తలకు ఇచ్చే హక్కు ఎవరు కల్పించారని ప్రశ్నించారు.బీఆర్ఎస్‌లో ఆర్థికంగా స్థిరపడిన వారికి సంక్షేమ పథకాలు ఇస్తూ నిజమైన లబ్ధిదారులకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు.మా పార్టీ కండువా కప్పుకున్న వారికే సంక్షేమ పథకాలు అమలు చేస్తామనడం సిగ్గు చేటన్నారు.అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డిప్యూటీ తహసీల్దార్ సూరయ్యకు అందజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ముల్కూరు గోపాల్‌రెడ్డి,మండల కమిటీ సభ్యులు కే.సత్యనారాయణ, కాంపాటి శ్రీను, కిన్నెర పోతయ్య, బానోతు లచ్చీరాం, నాగం మల్లయ్య ,బూడిద లింగయ్య కొండ భాస్కర్, నాయకులు చర్లపల్లి మల్లయ్య, ముల్కూరు మనమ్మ, చర్లపల్లి యాదమ్మ, రంజా,బానోతు వెంకన్న, గుగులోతు కృష్ణ,బాలాజీనాయక్ పాల్గొన్నారు.

## దేశం మంచి క్రీడాకారున్ని కోల్పోయింది

**నవతెలంగాణ కోదాడరూరల్**

అభినవ్ మృతితో దేశం మంచి క్రీడాకారుని కోల్పోయిందని పలువురు పట్టణ ప్రముఖులు అన్నారు. శనివారం అభినవ్ 22వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల వద్ద ఉన్న అభినవ్ విగ్రహానికి వారి తల్లిదండ్రులు మేకల వెంకటేశ్వర్లు, అరుణలతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెస్ చిచ్చర పిడుగు, ఆసియన్ ఛాంపియన్ మేకల. అభినవ్ 20 ఏండ్ల కింద రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం క్రీడా జగత్తుకు తీరని లోటన్నారు.అనంతరం నయానగర్ లో మేకల అభినవ్ పేరిట ఉన్న వీధి ఆర్చి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో అభినవ తల్లిదండ్రులు మేకల వెంకటేశ్వర్లు, అరుణ, సూర్యాపేట మాజీ మున్సిపల్ చైర్మెన్ జుట్టు కొండ సత్యనారాయణ, ఎంఈఓ సలీమ్ షరీఫ్, చెస్ కర్నాకర్,దొంగరి వెంకటేశ్వర్లు , పైడిమర్రి సత్తిబాబు, చందు నాగేశ్వరరావు, గుండెల సూర్యనారాయణ, సుంకరి అజయ్‌కుమార్, రామినేని శ్రీనివాసరావు, దొంగరి శ్రీనివాస్,అంగిరేకుల నాగార్జున, చందర్‌రావు,తీపిరిశెట్టి సుశీల, క్రీడాకారులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## ఎడమకాల్వకు నీటిని విడుదల చేయాలి

**నవతెలంగాణ-మునగాల**

సాగర్ ఎడమకాల్వకు నీటిని విడుదల చేసి ఎండుతున్న వరి పంటలను కాపాడాలని కోదాడ మాజీ ఎమ్మెల్యే నలమాద పద్మావతి డిమాండ్ చేశారు.శనివారం కాంగ్రెస్ కిసాన్ సెల్ ఆధ్వర్యంలో మునగాల హెడ్ రెగ్యులేటర్ ముక్త్యాల బ్రాంచి వద్ద రైతులతో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆలస్యమైనా రిజర్వాయర్‌లోకి నీరు వస్తుందనే ఆశతో రైతులు వరి పంట సాగు చేశారని తెలిపారు.ఒకవైపు నీరు రాక మరో వైపు తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో సాగు చేసిన పంటలు ఎండిపోతున్నాయని చెప్పారు.వేలాది రూపాయల పెట్టుబడులు పెట్టి రైతులు దివాళా తీసే పరిస్థితి దాపురించిందన్నారు.రైతుల సాగు నీటి కష్టాలను గుర్తించి వెంటనే మొదటి జోన్ వరకు నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు కొప్పుల జైపాల్‌రెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు కొలిశెట్టి బుచ్చిపాపయ్య, నాయకులు కాసర్ల కోటేశ్వరరావు, భీమపంగు శంకర్,వివిధ గ్రామాల రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో గణేష్ నిమజ్జనోత్సవం జరుపుకోవాలి

**సూర్యాపేట :** పట్టణ ప్రజలు ఈ నెల 27 న నిర్వహించే గణేష్ నిమజ్జనోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కాంగ్రెస్ జిల్లా నాయకులు శనగాని రాంబాబుగౌడ్ అన్నారు.శనివారం స్థానిక తాళ్లగడ్డలోని 29 వార్డులో నెలకొల్పిన గణేష్ విగ్రహం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.శ్రీ గణనాథుని నవరాత్రి ఉత్సవాలు భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలని కోరారు.

## అర్హులకు అందని సంక్షేమపథకాలు

**నవతెలంగాణ-పెన్‌పహాడ్**

కేసీఆర్ ప్రభుత్వంలో అర్హులకు ప్రభుత్వ సంక్షేమపథకాలు అందడం లేదని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రణపంగ కృష్ణ విమర్శించారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట రాష్ట్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు.అనంతరం సీనియర్ అసిస్టెంట్ బండి కృష్ణారెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు గుంజ వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, గుండు వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.



## అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

**నవతెలంగాణ-పెన్‌పహాడ్**

అంగన్వాడీలు ఎదుర్కుంటున్న సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు రణపంగ కృష్ణ విజ్ఞప్తి చేశారు.మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట 13 రోజులుగా నిర్వహిస్తున్న అంగన్వాడీల సమ్మెకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యుడు గుంజ వెంకటేశ్వర్లు,అంగన్వాడీ టీచర్ల సంఘం జిల్లా కార్యదర్శి బొలిశెట్టి భాస్కరమ్మ, అంగన్వాడీలు మంగ, లక్ష్మీ, లలిత, నీలమ్మ, విజయ, వసంత, జానీభేగం పాల్గొన్నారు.

## నేడు తిరుమలగిరిలో బీఆర్ఎస్ సమావేశం

**తిరుమలగిరి:** మున్సిపల్ కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో బీఆర్ఎస్ మండల ప్రజాప్రతినిధులు, ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నామని ఆపార్టీ మండల అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి తెలిపారు.శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఈనెల 29న రాష్ట్ర ఆర్థిక . వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు, మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి పర్యటనను విజయవంతం చేయడం కోసం ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు.మండల పరిధిలోని ఎంపీపీ, మున్సిపల్ చైర్మెన్,జెడ్పీటీసీ, పీఏసీఎస్ చైర్మెన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కౌన్సిలర్లు అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## డ్రయినేజీ, సీసీరోడ్డు నిర్మించాలని వినతి

**నవతెలంగాణ-ఆలేరుటౌన్**

ఆలేరు మున్సిపాలిటీ 4వ వార్డు కాటమయ్య నగర్ కాలనీలో డ్రెయినేజీ, సీసీరోడ్డు నిర్మించాలని కోరుతూ శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్ , ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డికి కాలనీవాసులు వినతిపత్రం అందజేశారు. కాలనీకి డ్రెయినేజీ, సీసీరోడ్డు మంజూరు చేసి కాలనీ అభివృద్ధికి కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు కాలనీవాసులు తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో కాలనీవాసులు మొరిగాడి ఇందిర, స్వప్న, లక్ష్మి , స్వర్ణలత, వెంకటేశు, మల్లేష్ ,శ్రీశైలం తదితరులు ఉన్నారు.



## రేవంత్‌రెడ్డిని కలిసిన ఐలయ్య

**నవతెలంగాణ-ఆలేరుటౌన్**

టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు రేవంత్ రెడ్డిని, శనివారం భువనగిరి పార్లమెంటు సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలసి ఆలేరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బీర్ల ఐలయ్య మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. రానున్న ఎన్నికల్లో తీసుకోవాల్సిన అంశాల గురించి చర్చించారు.రేవంత్ రెడ్డిని కలిసిన వారిలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంజీవరెడ్డి, నాయకులు ఉన్నారు.



# అంగన్‌వాడీల పట్ల ప్రభుత్వం కపట ప్రేమ

- సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్‌డి.పాషా

**నవతెలంగాణ-చౌటుప్పల్**

అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్స్ పట్ల ప్రభుత్వం కపట ప్రేమ చూపిస్తుందని సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్‌డి.పాషా అన్నారు. శనివారం అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్‌చేస్తూ టీచర్లు, హెల్పర్లు ఆర్డీఓ కార్యాలయం ఎదుట రెండో రోజు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం పాషా మాట్లాడుతూ అంగన్‌వాడీ టీచర్లు 13 రోజుల నుండి తమ న్యాయమైన డిమాండ్ల కోసం సమ్మె చేస్తుంటే ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తుందన్నారు. కనీస వేతనం టీచర్లకు 26వేలు, ఆయాలకు 18వేలు ఇవ్వాలని డిమాండ్‌చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ, ప్రమాద బీమా సౌకర్యం టీచర్లకు పది లక్షలు, ఆయాలకు ఐదు లక్షలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ టీచర్లతో సమానంగా రిటైర్మెంట్ బెనిఫిట్స్, సెలవులు ఇవ్వాలన్నారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం




అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్‌డి.సఫియా, జయప్రద, అరుణ, జయమ్మ, నిర్మల, మల్లమ్మ, ఉపేంద్ర, అమృత, లక్ష్మీ అంజమ్మ, సవిత, పార్వతమ్మ, అర్చన, ధనమ్మ, మాధవి, రమ్య, బుచ్చమ్మ పాల్గొన్నారు.



## లబ్దిదారులను గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలి

**నవతెలంగాణ-చౌటుప్పల్**

బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ప్రవేశపెడుతున్న డబుల్ బెడ్‌రూమ్ పథకం, గృహలక్ష్మి బీసీ లోన్లు, దళితబంధు లాంటి పథకాలు గ్రామ సభల ద్వారా ఎంపికచేసి లబ్దిదారులకు ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి అన్నారు. శనివారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో మందోళ్లగూడెం సీపీఐ(ఎం) గ్రామశాఖ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రభుత్వ పథకాలు డబుల్ బెడ్‌రూమ్, గృహలక్ష్మి బీసీ లోన్లు, దళితబంధు అనేక పథకాలు గ్రామసభల ద్వారా ఎంపిక చేయకుండా పార్టీ అనుచరులకే ఇవ్వాలని చూస్తుందన్నారు. గ్రామాల్లో అనేక మంది లబ్దిదారులు ఉన్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాల సర్వే చేస్తున్నారు తప్ప ఇచ్చేది మాత్రం పార్టీ అనుచరులకేనని విమర్శించారు. ఇప్పటికీ అనేక మంది అర్హులు రేషన్‌కార్డులు, పింఛన్లు, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్నారని, కానీ ప్రభుత్వం వాటి మీద దృష్టిపెట్టకుండా ఎన్నికల చుట్టూ తిరుగుతుందన్నారు. ప్రభుత్వం ప్రకటించిన సామాజిక తరగతుల లోన్లు అర్హులకు అందకుండా పక్కదారి పడుతున్నాయన్నారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేశ్, శాఖ కార్యదర్శి చెన్నబోయిన వెంకటేశ్, ఇట్టబోయిన శేఖర్, బోరెం శ్రీనివాస్‌రెడ్డి, పాపగల్ల లింగస్వామి, లక్ష్మారెడ్డి, సాలయ్య, లక్ష్మయ్య, కొండె శ్రీశైలం, అంజయ్య పాల్గొన్నారు.



## ఆలేరు నియోజకవర్గం సెక్టోరియల్, నోడల్ అధికారుల సమావేశం

**నవతెలంగాణ-ఆలేరుటౌన్**

ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో శనివారం ఎంపీడీవో కార్యాలయంలో జి. వీరారెడ్డి ,ఆర్ఓ అడిషనల్ కలెక్టర్ -97 ఆలేరు ఆధ్వర్యంలో 27 ఆలేరు నియోజకవర్గస్థాయి సెక్టోరియల్ అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించారు.సమావేశంలో ఆర్ఓ -97 ఆలేరు నోడల్ అధికారులకు విధులు గురించి వివరించారు. సెక్టార్ ఆఫీసర్లకు వారి పోలింగ్ కేంద్రాల్లో ఉన్న మౌలిక సదుపాయాల గురించి ,రూట్ ప్లాన్ , కమ్యూనికేషన్ ప్లాన్ గురించి వివరించారు.సున్నితమైన పోలింగ్ కేంద్రాల్లో చాలా జాగ్రత్తగా ముందస్తుగా ఎలాంటి గొడవలు జరగకుండా చర్యలు తీసుకోవలసిన అవసరం గురించి మాట్లాడారు . వాటి వివరాలను సెక్టోరియల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఏసీపీ శివరాంరెడ్డి సమావేశానికి హాజరై శాంతి భద్రతల పరిరక్షణ కోసం తీసుకుంటున్న అంశాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారి ఆలేరు తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, 97 ఆలేరు నియోజకవర్గం పరిధిలోని తహశీల్దారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## పత్తి పంటను ధ్వంసం చేసిన గుర్తు తెలియని వ్యక్తులు

**నవతెలంగాణ -పలిగొండరూరల్**

గుర్తుతెలియని వ్యక్తులు పత్తి పంటను ధ్వంసం చేసిన ఘటన మండల పరిధిలోని పులిగిల్ల గ్రామంలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పులిగిల్ల గ్రామానికి చెందిన బుగ్గ శ్రీశైలం అదే గ్రామానికి చెందిన పైళ్ల తరుణ్ రెడ్డి,పైళ్ల విష్ణువర్ధన్ రెడ్డిల వద్ద 22 ఎకరాల భూమిని కౌలుకు తీసుకున్నారు.22 ఎకరాల భూమిలో 9 ఎకరాలు బుగ్గ శ్రీశైలం సాగు చేసుకోగా మిగత 13 ఎకరాల భూమిని మంద బిక్షపతి,బుగ్గ మల్లయ్య, వేముల మధులకు బుగ్గ శ్రీశైలం ఉప కౌలుకు ఇచ్చారు.అట్టి 13 ఎకరాల భూమిలో పత్తి చేను వేయగా బుధవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు పత్తి పంటపై (గడ్డిమందు) స్ప్రే చేసి పత్తి పంటను ధ్వంసం చేసినట్లు తెలిపారు.బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పెండ్యాల ప్రభాకర్ తెలిపారు.



## ప్రజా సమస్యలు పరిష్కరించడం బాధ్యత

- ప్రభుత్వ విప్ గొంగిడి సునీత

**నవతెలంగాణ-ఆలేరుటౌన్**

ప్రజా సమస్యల పరిష్కరించడం తన బాధ్యత అని ఆలేరు ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ విప్ గొంగిడి సునీత అన్నారు. నియోజకవర్గ కేంద్రంలో శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కలిసిన వారిని ఉద్దేశించి మాట్లాడారు. వినతులు స్వీకరించారు. అధికారులతో మాట్లాడారు. పలువురు ప్రజాప్రతినిధులు వర్గంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజలు పాల్గొన్నారు.

## ఆర్థికఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

**నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం**

ఆర్థిక ఇబ్బందులకు తాళలేక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని జనగాం గ్రామంలో శనివారం జరిగింది. ఎస్సై రాఘవేంద్ర తెలిపిన వివరాల ప్రకారం.. జనగాం గ్రామానికి చెందిన వరికుప్పల రాజు(25)కంప్రెషన్ బండి నడుపుతుండేవాడు. బండి సరిగా నడవడంలేదు. ఆర్థిక ఇబ్బందులకు తాళలేక శనివారం ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుని తండ్రి వరికుప్పల కృష్ణయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



## చెరువులను గోదావరి జలాలతో నింపాలి

**నవ తెలంగాణ- భూదాన్ పోచంపల్లి**

పోచంపల్లి కృష్ణా జలాల ద్వారా నీరు అందించాలని కోరుతూ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు జింకల బసవయ్య శనివారం తహసీల్దార్ వీరా భాయ్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పోచంపల్లి మండలంలోని ఎక్కువ ప్రాంతం మూసీ నది పరివాహక ప్రాంతమన్నారు. మూసీ నదికి సంబంధించిన విషపూరిత కాలుష్యా జలాలు కాల్వలు, గొలుసు కట్టు చెరువుల ద్వారా గ్రామాలకు వస్తున్నాయన్నారు. కాలుష్య జలాలతో పండిన ధాన్యం, కూరగాయలు, పాలకు మార్కెట్లో డిమాండ్ వీపరితంగా పడిపోయిందన్నారు. రాబోయే కాలంలో వ్యవసాయ రంగం పూర్తిగా దెబ్బతినే ప్రమాదమున్నదన్నారు. మూసీ చెరువులలోని చేపలు ప్రతి సంవత్సరం చనిపోయి మత్స్యకారులు ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. చెరువులను గోదావరి జలాలలో నింపాలని కోరారు. ఈ కార్యక్రమంలో అశోక్ ,చింతల రామచంద్రం, రమేష్ ,శ్రీనివాస్ సహదేవ్, రామచంద్రం ,లింగం స్వామి, తదితరులు పాల్గొన్నారు.



## నాణ్యమైన విద్య..పిల్లల హక్కులపై రౌండ్‌టేబుల్ సమావేశం

**నవతెలంగాణ-భువనగిరి**

పట్టణ కేంద్రంలోని వెటర్నరీ కార్యాలయంలో శనివారం నాణ్యమైన విద్య. పిల్లల హక్కు, విద్య సామర్థ్యాలు అందించటం ప్రభుత్వ చట్టభద్ద భాద్యత అనే అంశం ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రజా సంఘాల బాధ్యులు మాట్లాడుతూ జిల్లాలో దిగజారిన విద్యా ప్రమాణాలు మెరుగు పరచాలని డిమాండ్ చేస్తూ విద్యా సామర్థ్యాలు అందించడం ప్రభుత్వ చట్టబద్ధ బాధ్యతగాగుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఎర్ర శివరాజు సమన్వయం చేయగా ఎంవీఎఫ్ ఎఫ్ స్టేట్ కో. ఆర్డినేటర్ జె భాస్కర్, సిఎసియల్ రాష్ట్ర కన్వీనర్ నిమ్మయ్య, సీఆర్‌పీఎఫ్ సెక్రటరీ వివి.రావు, కె.మల్లేశం జిల్లా కన్వీనర్ ఎ.వినోదుకుమార్, ఏఐపీఏ జిల్లా కన్వీనర్ కొడారి వెంకటేష్, మదర్స్ అసోసియేషన్ బి.రాంబాయి, సరోజినీ, రాధా, యాత్ర శివలింగం, పిలుపు అమరేందర్ రెడ్డి, పార మమత, షార్ప్ శ్రీరాములు, గాడ్స్ హార్ట్ ఫర్ ది నేషన్ స్టాన్లీ, స్కీడ్ భాను, డీఎస్పీ నల్ల నరేందర్, వైస్సార్ టీపీ కన్వీనర్ ఎండీ అత్తహర్, బి యస్ పి బట్టు రామచంద్రయ్య, రవీనందన్, రిటైర్డ్ టీచర్ వెల్లంకి పురుషోత్తం రెడ్డి, క్రిస్టాపర్, రూబెన్ పాల్గొన్నారు.

## దళితబంధులో ఎమ్మెల్యేల రాజకీయ జోక్యం తగదు

**నవతెలంగాణ -బొమ్మలరామారం**

దళితబంధులో ఎమ్మెల్యేల రాజకీయ జోక్యం తగదని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ర్యాకల శ్రీశైలం అన్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన ఆ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ కార్పొరేషన్ రుణాలు అర్హులందరికీ అందాలంటే కనీసం 1500కోట్ల రూపాయలు కేటాయించి దళితులకు న్యాయం చేయాలన్నారు. ఇటీవల ఢిల్లీ ప్రభుత్వం 300యూనిట్ల వరకు దళితులకు ఉచిత కరెంట్ ఇస్తుందని మన రాష్ట్రంలో కూడా ఆ మాదిరిగానే ఇచ్చే విధంగా 342 జీవో ను సవరించి300 యూనిట్ల వరకు ఉచితకరెంట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# సమ్మెపై అధికారుల నిర్బంధం

**నవతెలంగాణ- సంస్థాన్ నారాయణపురం**

సమ్మె కార్మికుల హక్కు..ప్రజల హక్కులను కాపాడాల్సిన పాలకులే నిర్బంధాలకు పాల్పడుతున్నారు..ఉద్యమాల ద్వారా అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ఆ ప్రభుత్వం కింద పనిచేస్తున్న అధికారులు అంగన్వాడీ సమ్మెపై నిర్బంధం కొనసాగిస్తున్నారు. అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని,గ్రాడ్యూటీ అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని,పెన్షన్ పెంచాలని కోరుతూ సెప్టెంబర్ 11 నుంచి సమ్మె చేస్తున్న అంగన్వాడీ ఉద్యోగులపై పరోక్షంగా ప్రభుత్వం ప్రత్యక్షంగా అధికారులు పలు నిర్బంధాలను కొనసాగిస్తున్నారు. అంగన్వాడీ సెంటర్లలో పనిచేసే మహిళలు బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారే ఎక్కువగా ఉన్నారు.వామపక్ష కార్మిక సంఘాలైన సీఐటీయూ,ఏఐటీయూసీ తదితర సంఘాల నాయకులు చేపట్టే కార్యక్రమాలకు కార్మిక, ఉద్యోగులను పోకుండా అడ్డుకోవడమే ప్రభుత్వం, అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తుంది. సమ్మె ప్రారంభం రోజు సెప్టెంబర్ 11న సమ్మెలో పాల్గొనేందుకు వచ్చిన అంగన్వాడీ ఉద్యోగులను అధికారులు ప్రభుత్వ అండదండలతో పలు బెదిరింపులకు పాల్పడ్డ సంఘటనలు పాఠకులకు విధితమే.అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగలగొట్టి తెరిపించిన సంఘటనలు వెలుగు చూసాయి. సమ్మెలో పాల్గొంటే బిదుల నుంచి తొలగించి ఇతరులను నియమిస్తామని బెదిరించినట్టు తెలిసింది. అధికారుల నిర్బంధాలను వెల్లడించడానికి ఉద్యోగులు భయాందోళనలకు గురవుతున్నారు. విధులు నిర్వర్తించకుండా సమ్మెలో పాల్గొంటే శిశువులు, గర్భిణులు, బాలింతలకు పోషకాహారం అందక నష్టం జరుగుతుందని ప్రభుత్వం భావిస్తే అందులో తప్పేమీ లేదు కానీ సెంటర్లు తెరవకుండా వచ్చిన సరుకులు సరిగ్గా పంపిణీ చేయకుండా దుర్వినియోగం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవడంలో నెలసరి మామూళ్లను వసూలు చేసుకుంటున్న అధికారులపై ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో అర్థం కాని పరిస్థితి నెలకొంది. దేశవ్యాప్తంగా ఐసీడీఎస్‌ను ప్రారంభించి 48 ఏండ్లు కావస్తుంది. అర్ధ శతాబ్ది ఉత్సవాలు జరుపుకునేందుకు ప్రభుత్వాలు సిద్ధమవుతున్నాయి. 48 ఏండ్లుగా చాలీచాలని జీతాలతో పని చేస్తున్న అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో పాలకులకు చిత్తశుద్ధి కొరబడింది.రాష్ట్రంలో వీఆర్ఏ,గ్రామపంచాయతీ సెక్రటరీలు,కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ ప్రభుత్వం ఆఖరికి ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసింది.అంగన్వాడీలపై కక్ష సాధింపు ఎందుకు చేస్తుందో అర్థం కావడం లేదని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఆగస్టు 18న ఐసిడిఎస్ మంత్రి సత్యవతి రాథోడ్ అంగన్వాడి సంఘాలతో జాయింట్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఇచ్చిన హామీ కి విరుద్ధంగా ఆగస్టు 25న అతి తక్కువ రిటైర్మెంట్



బెనిఫిట్స్ ప్రభుత్వం ప్రకటించింది.అసంతృప్తికి గురైన అంగన్వాడీలు పోరాటం తప్ప మరో మార్గం లేదని సిఐటియు,ఏఐటియుసి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేసుకొని సెప్టెంబర్ 11 నుండి సమ్మెకు దిగారు.సమ్మెను విచ్చిన్నం చేసేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తుందనే విమర్శలు వినిపిస్తున్నాయి.

### నిర్బంధాలతో ప్రజా ఉద్యమాలను ఆపలేరు

**సిఐటియు జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి)**

సమ్మె చేయడం కార్మిక ఉద్యోగుల హక్కు. నిర్బంధాలతో ప్రజా ఉద్యమాలను ఆపాలనుకుంటే పాలకులకే ప్రమాధం.గత ప్రభుత్వాలు చేసిన తప్పిదాలను బీఆర్ఎస్ చేస్తుంది.అంగన్వాడీల డిమాండ్లను తప్పనిసరిగా పరిష్కరించాలి.పని భారం తగ్గించాలి.ఇసిసిఇ యాప్ ను పూర్తిగా రద్దు చేయాలి.మదర్స్ కమిటీలకు తల్లులనే నియమించాలి.గ్రామ సర్పంచులను చైర్మన్గా నియమించే పద్ధతిని ఉపసం హరించుకోవాలి. సెంటర్ అదే డబ్బులు అంగన్వాడీ టీచర్ అకౌంట్లోనే వేయాలి.జిపిఎస్ యాప్ ను రద్దు చేయాలి. రోజుకు మూడుసార్లు ఫోటో పెట్టి విధానాన్ని వెనక్కి తీసుకోవాలి.పీహెచ్సీలో వంట చేసే విధానాన్ని రద్దు చేయాలి.బిఎల్ఓ డ్యూటీలు రద్దు చేయాలి.2017 నుంచి పెండింగ్ లో ఉన్న టిఏ,డిఏ,ఇంక్రిమెంట్లను చెల్లించాలి.ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి.



# బహిరంగసభను జయప్రదం చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నర్సింహులు

**నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్**

చారిత్రకంగా, రాజకీయంగా ఎంతో ప్రాధాన్యత కలిగిన పెద్ద కందుకూరులో ఆదివారం జరిగే అమరుల యాదిలో బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నర్సింహులు అన్నారు. శనివారం, మండలంలోని పెద్ద కందుకూరులో అమరుల యాదిలో బహిరంగ సభ జయప్రదాన్ని కాంక్షిస్తూ ఆ పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో అమరజీవి కామ్రేడ్ వీరవల్లి మల్లారెడ్డి ఈ ప్రాంతంలో కమ్యూనిస్టు ఉద్యమ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు, వీరవేల్లి మల్లారెడ్డి నాయకత్వంలో వందలాది మంది కమ్యూనిస్టు పార్టీలోకి వచ్చారన్నారు. కమ్యూనిస్టు పార్టీలో పని చేస్తూ మరణించిన నాయకులను స్మరించుకునేందుకు ఈ సభను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అన్ని వర్గాల ప్రజలు, గ్రామ ప్రజలు ఈ సభ జయప్రదానికి సహకరించాలని జయప్రదం చేయాలని కోరారు. ఈ సభకు సిపిఎం రాష్ట్ర నాయకత్వం



హాజరవుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బబ్బురి పోశెట్టి, పెద్ద కందుకూరు సర్పంచ్ భీమగాని రాములు గౌడ్, శాఖ కార్యదర్శి కాళ్ళే స్వామి, పత్తి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# దళితబంధు ఎంపికలో రాజకీయ జోక్యం తగదు

**నవతెలంగాణ-ఆలేరుటౌన్**

ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దళిత బంధు పథకం ఎంపికలో రాజకీయ జోక్యం తగదని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ ఇక్బాల్ అన్నారు. ఆలేరు పట్టణంలో శనివారం విలేకరులతో మాట్లాడుతూ అర్హులైన వారందరికీ దళిత బంధు పథకం ద్వారా లబ్ది చేకూర్చాలన్నారు. ఎస్సి కార్పోరేషన్ రుణాలు అర్హులందరికీ అందాలంటే కనీసం 1500కోట్ల రూపాయలు కేటాయించి దళితులకు న్యాయం చేయాలన్నారు. ఢిల్లీ ప్రభుత్వం 300యూనిట్ల వరకు దళితులకు ఉచిత కరెంట్ ఇస్తుందని, రాష్ట్రంలో కూడా ఈ పథకాన్ని అమలు చేయడం ద్వారా ప్రతి దళితునికి న్యాయం చేసినట్లు అవుతుందని పేర్కొన్నారు .కేంద్ర బీజేపీ సర్కార్ పథకం ప్రకారమే దళితుల ఉండబడిన రాజ్యాంగ హక్కులను కాలరాస్తుందన్నారు ప్రభుత్వరంగ సంస్థలను అమ్ముతూ రిజర్వేషన్లకు సమాధి చేస్తుందన్నారు. దళితుల ప్రధాన ఉపాధి వనరుగా ఉన్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి బడ్జెట్ లో నిధులు తగ్గిస్తూ నోటి కాడి బుక్క లాగేసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మొరిగాడి.రమేష్, ఘనగాని. మల్లేష్, తాళ్లపల్లి. గణేష్, చేన్న. రాజేష్, కాసుల. నరేష్, ఎలుగల. శివ తదితరులు పాల్గొన్నారు.

# సమ్మెకు సిద్ధమవుతున్న గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు

- జేఏసీ చైర్మెన్ దాసరి పాండు

**నవతెలంగాణ -భువనగిరిరూరల్**

గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు జేఏసీ ఆధ్వర్యంలో సమ్మెకు అక్టోబర్



రెండవ తేదీ నుండి సిద్ధమవుతున్నామని జిల్లా డీపీఓ అధికారికి సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా జేఏసీ జిల్లా చైర్మెన్ దాసరి పాండు మాట్లాడుతూ34 రోజులుగా సమ్మె చేసినప్పటికీ ప్రభుత్వం సమస్యలు పరిష్కరిస్తామని చెప్పడంతో తాత్కాలికంగా వాయిదా వేశామని, సమ్మె వాయిదా వేసిన తర్వాత పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నుండి ఎలాంటి స్పందన రాకపోవడం విచారణకరమన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించాలని, జేఏసీ నాయకులను చర్చలకు పిలవాలని కోరారు. నాలుగు నెలలు ఐదు నెలలుగా పెండింగ్లో ఉన్నదని, పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు వారికి కనీస వేతనం 26,000 చెల్లించాలని, ఉద్యోగ భద్రత , ఈఎస్ఐపీఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోగ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైల గణపతి రెడ్డి ,రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ ,జిల్లా అధ్యక్షులు బందెల బిక్షం, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు కొల్లూరు ఆంజనేయులు, గోసంగి పరమేష్ ,యాదగిరి, ఆడపు స్వామి, పాపయ్య ,కృపాకర్ ,బాపు సాయిలు లక్ష్మీ ,జహంగీర్ ,మల్లమ్మ ,పద్మ ,మనమ్మ పాల్గొన్నారు.

## స్పృహ తప్పిపడిపోయిన తహసీల్దార్

**నవతెలంగాణ-ఆలేరుటౌన్**

ఆలేరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో నియోజకవర్గం స్థాయి ఎన్నికల సన్నాక సమావేశం శనివారం జరుగుతుండగా , నియోజకవర్గంలోని మోటకొండూరుకు చెందిన తహసీ ల్దార్ శంతిలాల్ నాయక్ స్పృహ తప్పి పడిపోయారు. వెంటనే అధికారులు తహసీల్దార్‌ను ఆసుపత్రి కి తరలించారు. తహసీల్దార్ క్షేమంగా ఉన్నాడనిఅధికారులు తెలిపారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

**నవతెలంగాణ-మోత్కూర్**

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రైవేటు పాఠశాలల యాజమాన్య సమాఖ్య(ట్రెస్మ) ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రతి పాఠశాల నుండి ఒక ఉపాధ్యాయుని ఎంపిక చేయగా శనివారం జిల్లా కేంద్రంలో ఉత్తమ ఉపాధ్యాయులకు శాలువలు,మెమొంటో ల తో ఘనంగా సన్మానించారు. మండలంలోని పలు పాఠశాలలకు చెందిన ఎ. రమేష్ (సెక్రెడ్ హార్ట్ స్కూల్), ఎస్. లావణ్య ( శివ శివాని హై స్కూల్), పి.శోభారాణి (లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ ), బి .సోమయ్య( సెయింట్ ఆన్స్ హై స్కూల్ ), కె. మాధవి (సెయింట్ ఆన్స్ గుండాల ), కె.జ్యోతి (శ్రీ విద్యానికేతన్ కిడ్స్ పాఠశాల)లు సన్మానం పొందారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రయివేటు పాఠశాల యజమానుల సంఘం అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు, శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు అచ్చయ్య, మోత్కూరు మండల ప్రైవేటు పాఠశాలల అధ్యక్షులు శ్రీ ఓ. సత్యనాథ్ పాల్గొన్నారు.



## బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా సృజన

నవ.తెలంగాణ -భూదాన్ పోచంపల్లి



పట్టణకేంద్రానికి కేంద్రానికి చెందిన కుడికాల సృజనను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలుగా నియమిస్తున్నట్టు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ నియామక పత్రం జారీ చేశారు. శనివారం నియామక పత్రాన్ని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం సృజనకు అందజేశారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం అధ్యక్షురాలు మెరుగు శశికళ డైరెక్టర్ నీలమ్మ, జెళ్ల వెంకటమ్మ ,దోరణాల స్రవంతి, నీరజ ,తదితరులు పాల్గొన్నారు.

## మోడ్రన్ దోబీగాట్ పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ -ఆలేరుటౌన్



ఆలేరు పట్టణంలో శనివారం మంతపురి రోడ్డు వద్ద రెండు కోట్ల రూపాయల విలువైన మోడ్రన్ దోబీ ఘాట్ పనులకు శనివారం ఆలేరు శాసనసభ్యురాలు రాష్ట్ర ప్రభుత్వ మహేందర్రెడ్డి శంకుస్థాపన చేశారు .ఈ సందర్భంగా మాట్లాడుతూముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి పనులు , సంక్షేమ పథకాలు, శరవేగంగా కొనసాగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ వస్పరి.శంకరయ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేశం, కౌన్సిలర్ బేతి. రాములు,మామిడాల నరసింహులు, సంఘం నాయకులు తునికి రామారావు, తునికి దశరథ, అజయ్, బాలరాజు, గణేష్, భాస్కర్, బాలకిషన్ పాల్గొన్నారు.

## విద్యార్థి దశలోనే ...
## ఎన్నికల విధానంపై అవగాహన కలిగి ఉండాలి

- అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



విద్యార్థి దశలోనే ఎన్నికల విధానంపై అవగాహన కలిగి ఉండాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని ఉదయాదిత్య భవన్‌లో కవిత్వము, గేయ రచన, పాటలు, నాటక ప్రదర్శనలపై పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరుగా నమోదు ఓటు హక్కు వినియోగంపై విద్యార్థుల చేత వారి కుటుంబాల భాగస్వామ్యం పెంపొందించేందుకు ఎన్నికల కమిషన్ ప్రత్యేక కార్యక్రమం చేపట్టిందన్నారు. భవిష్యత్తు ఓటర్లు నూతన ఓటర్లుగా ఉన్న యువత ప్రజాస్వామిక ఎన్నికల విధానం ఆవశ్యకతపై అవగాహన పెంపొందించుకోవాలని తెలిపారు. అందులో భాగంగా 22 విద్యా సంస్థల నుండి 150 కి పైగా విద్యార్థులు పోటీలలో పాల్గొన్నారు. ఈ పోటీలు తెలుగు, హిందీ, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో నిర్వహించారు. పోటీలలో భాగంగా నాటక ప్రదర్శన జిల్లాస్థాయిలో ప్రథమ బహుమతిగా 10000 రూపాయలు నకిరేకల్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల విద్యార్థులు, రెండవ బహుమతిగా 8000 రూపాయలు చర్లపల్లి రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల విద్యార్థులు, మూడో బహుమతిగా 5000 రూపాయలు నల్లగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు, కవిత్వం, గేయ రచనల పోటీలకు మొదటి బహుమతి 5000 లు ఎస్. ప్రియాంక ఒకేషనల్ జూనియర్ కళాశాల నల్లగొండ, రెండో బహుమతి 4000లు మనోజ్ఞ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల చర్లపల్లి, మూడో బహుమతి 3000 రూపాయలు జి రేణుక గౌడ్ జూనియర్ కళాశాల నల్లగొండ గార్లకు నగదు పారితోషికం తో పాటు మోమెంటో, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, డీపీఓ విష్ణు వర్ధన్ రెడ్డి,డిఈఓ బిక్షపతి,అర్డిఓ.రవి,న్యాయ నిర్ణేతలుగా పురుషోత్తమాచార్యులు, సుంకిరెడ్డి నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్



నవతెలంగాణ- భువనగిరిరూరల్

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అంగన్వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ కోరారు. సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్వాడీలు కలెక్టరేట్ ఎదుట చేపట్టిన సమ్మె శనివారం 13వ రోజు కొనసాగింది. ఈ సమ్మెకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. అంగన్వాడీ ఉద్యోగులు గ్రామాల్లో పిల్లలకు లబ్దిదారులకు పౌష్టికారాన్ని అందించే విద్యాబుద్ధులు నేర్పించి ఐసీడీఎస్‌ను బలోపేతం చేసేదాంట్లో ప్రముఖ పాత్ర ఉందన్నారు. దీంతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవడంలో పనిచేస్తున్నారన్నారు. ముందస్తుగా తమ సమస్యలను పరిష్కారం చేయాలని సంబంధిత మంత్రితో చర్చలు జరిపి ఇచ్చిన హామీల అమలు చేయకపోవడం వల్లనే అంగన్వాడీలు సమ్మెలోకి వెళ్లారన్నారు. ఉద్యమాన్నినీరుగార్చే విధంగా భ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. టీచర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.10 లక్షలు, ఆయాలకు రూ.5లక్షలు, పెన్షన్ సౌకర్యం కల్పించాలని ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, ఈఎస్ఐ బీమా సౌకర్యం కల్పించాలని చర్చలు జరిగాయని తెలిపారు. అంగన్వాడీల సమస్యలన్నింటిని పరిష్కారం చేస్తామని, ఇతర రాష్ట్రాల కంటే అధికంగా వేతనాలు చెల్లిస్తున్నామని గొప్పలు మాట్లాడడం సరైన విధానం కాదన్నారు. తమిళనాడు, పాండిచ్చేరి రాష్ట్రాల్లో కనీస వేతనాలు చెల్లిస్తున్నారని, పర్మనెంట్ చేశారని ,గుర్తింపు కార్డులు ఇచ్చారని హెల్త్ కార్డులు ఇచ్చారని తెలిపారు. రాష్ట్రంలో కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దాసరి పాండు కల్లూరు మల్లేశం అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బూరుగు సప్న, సిహెచ్ రామకుమారి, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు కొల్లూరి ఆంజనేయులు పాల్గొన్నారు.




## 'క్రమబద్ధీకరణ ప్రజాస్వామిక డిమాండ్'

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

దశాబ్దాలుగా విశ్వవిద్యాలయాల బాధ్యతను బుజస్కందాలపై మోస్తూ, ఉద్యోగ భద్రత లేక గోసరిల్లుతున్న విద్యాధికులైన కాంట్రాక్ట్ అధ్యాపకుల పట్ల నిర్లక్ష్యాన్ని విడనాడి ప్రభుత్వం వెంటనే క్రమబద్ధీకరణ చేయాలని విశ్వవిద్యాలయాల కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం రాష్ట్ర ప్రతినిధి డాక్టర్ ధర్మ తేజ డిమాండ్ చేశారు. ఎంజీ యూనివర్సిటీలో కాంట్రాక్ట్ అధ్యాపకులు పెన్డౌన్ చేసి రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన సాధన సమ్మె శనివారం 15వ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు ఆయన సంపూర్ణ మద్దతు తెలిపి మాట్లాడుతూ విశ్వవిద్యాలయాల్లో అంతరాలుగా కాంట్రాక్టు, సెల్ఫ్ ఫైనాన్స్, ఔట్సోర్సింగ్ , బోధన బోధ నేతర సిబ్బందిని ఆధునిక బానిసత్వం నుండి విముక్తి కల్పించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి గతంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

**ఎంజీ యూనివర్సిటీలో వంటావార్పుతో నిరసన**

కాంట్రాక్ట్ అధ్యాపకుల పట్ల నిర్లక్ష్యాన్ని విడనాడి ప్రభుత్వం వెంటనే క్రమబద్ధీకరణ చేయాలని డిమాండ్ చేస్తూ... మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన వంట వార్పు కార్యక్రమంతో నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘీభావంగా రాష్ట్ర ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళ ప్రతినిధులు మాట్లాడారు. విశ్వవిద్యాలయాల్లో అత్యధికంగా మహిళ ఉద్యోగులు పనిచేస్తున్న దృష్ట్యా క్రమబద్ధీకరణ ఒక సాధికారత చర్యకు ముందడుగు అవుతుందన్నారు. క్రమబద్ధీకరణను ఒక మానవ హక్కుగా సగౌరవంగా కాంట్రాక్ట్ అధ్యాపకులకు అందించాలని డిమాండ్ చేశారు. అధ్యాపకుల ఆత్మగౌరవం, శక్తి, దర్శిని కథకు గుర్తింపు క్రమబద్ధీకరణ అని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ అధ్యాపకుల రాష్ట్ర ప్రతినిధులు డా వేల్పుల కుమార్, వెంకటేశం, రామలింగం, సుజిత్, యాదయ్య, ఓ. కృష్ణయ్య, ఎంజీయూ అధ్యాపకులు డాక్టర్ విజయ్ కుమార్, డీ. రవీందర్ రెడ్డి, అమరేందర్, బిక్షమయ్య, సిహెచ్ రమేష్, దుర్గాప్రసాద్, రామచంద్రుడు, మౌనిక, రాజేశ్వరి, స్వప్న, జ్యోతి రాణి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల జీవితాల్లో
## వెలుగులు నింపేది ఉపాధ్యాయులే

నవతెలంగాణ-మోత్కూర్



విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్ది వారి జీవితాల్లో వెలుగులు నింపేది ఉపాధ్యాయులేనని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ డాక్టర్ జి.లక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు. మోత్కూర్ మండలం దాచారం ఉన్నత పాఠశాలలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, అండెం రాంరెడ్డి, సత్తెమ్మల స్మార్ కార్థం శనివారం గురుపూజోత్సవం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువుల కృషితోనే పాఠశాలలు అభివృద్ధి చెందుతాయని, మంచి ఫలితాలు వస్తాయన్నారు. అలాంటి కృషి చేసిన ఉపాధ్యాయులను అందరూ గుర్తుంచుకునే విధంగా గురుపూజోత్సవము నిర్వహించి సన్మానించడం అభినందనీయమని పేర్కొన్నారు. పాఠశాల అభివృద్ధి కోసం, విద్యార్థుల అభ్యున్నతి కోసం కృషి చేసిన ఉపాధ్యాయులను మరవరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు అండెం దయాకర్ రెడ్డి, అండెం సుధాకర్ రెడ్డి, దుర్గాప్రసాద్, ఆకవరం వల్లభాయ్, ప్రధానోపాధ్యాయుడు సూరం శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, వీరయ్య, ఆనంద్ ,యాదయ్య, యగ్నేష్, నరేందర్ ,వెంకటేశ్వరరావు, అంగన్వాడీ టీచర్లు రాజ్యలక్ష్మి ,నర్మద, విశ్రాంత సీటిపివో యాదలక్ష్మిలను ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా డైరెక్టర్ ఎస్.ఎన్.చారి పాల్గొన్నారు.

## చందుపట్లలో
## చిరుతపులి సంచారం ?

- భయాందోళనలో స్థానికులు

నవతెలంగాణ-చివ్వెంల



మండలంలోని చందుపట్ల గ్రామంలో చిరుతపులి సంచరిస్తున్నట్టు శనివారం తెల్లవారుజామున చందుపట్ల గ్రామానికి చెందిన బోడపట్ల ఎర్రయ్య తన వ్యవసాయ భూమి వద్ద చిరుత పులి సంచరిస్తున్నట్లు స్థానిక ఎంపీటీసీ కోడి బండ్లయ్యకు విషయాన్ని తెలియజేశాడు.వెంటనే ఆయన విషయాన్ని జిల్లా ఫారెస్ట్ అధికారులకు, చివ్వెంల పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించారు. అధికారులు వెంటనే స్పందించి ఘటనా స్థలానికి చేరుకున్నారు.ఆనవాలు, పాదాలను గుర్తించి. వ్యవసాయక్షేత్రంలో ఉన్న రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఘటనాస్థలాన్ని బీఆర్ఎస్ మండల యువజన విభాగం ఉపాధ్యక్షుడు భూక్యా నాగునాయక్, బీమ్లాతండ సర్పంచ్ హాముడా, చందుపట్ల సర్పంచ్ బోయిలకృష్ణ పరిశీలించారు..

**పులి సంచరిస్తుందనడం అవాస్తవం**

**జిల్లా ఫారెస్ట్ అధికారి- సతీష్**

చందుపట్ల గ్రామంలో శనివారం పులి సంచరిస్తుందన్న వార్తలు సోషల్ మీడియాలో వస్తున్న వార్తలో వాస్తవం లేదు. ఆనవాలు గుర్తించిన పాదాలను ల్యాబ్‌కు పంపించగా హైనాగా నిర్ధారణ అయ్యింది. ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని, అప్రమత్తంగా ఉండాలి.

## స్కూటీని ఢీ కొట్టిన టిప్పర్

- వ్యక్తి మృతి
- న్యాయం చేయాలని మృతుని బంధువుల రాస్తారోకో

నవతెలంగాణ-దేవరకొండ



స్కూటీని టిప్పర్ ఢీ కొట్టడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం దేవరకొండ పట్టణంలోని బస్టాండు సమీపంలో చేసుకుంది. పోలీసులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం కొండ మల్లేపల్లి మండలం ఘాజీ నగర్ గ్రామపంచాయతీ పరిధిలోని కారు బరు తండాకు చెందిన నేనావత్ పంతు(52) పట్టణంలో చిన్న వ్యాపారం చేసుకుంటూ జీవిస్తున్నాడు. శనివారం తన ద్విచక్ర వాహనంపై బస్టాండ్ నుండి కోర్టు వైపు వెళుతుండగా వెనక నుండి వచ్చిన టిప్పర్ ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. టిప్పర్ ఆపి డ్రైవర్ పారిపోతుండగా స్థానికులు పట్టుకుని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ బస్టాండ్ సమీపంలోని ప్రధాన రహదారిపై బంధువులు రాస్తారోకో నిర్వహించారు. ప్రమాదానికి గురై మృతి చెందిన మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించకుండా మృతిని బంధువులు అడ్డుకున్నారు. దాదాపు మూడు గంటలు రోడ్డుపైన మృతదేహం పడి ఉంది. మృతదేహాన్ని తొలగించేందుకు పోలీసులు ప్రయత్నించగా గ్రామస్తులు అడ్డుకున్నారు. ఒక దశలో పోలీసులకు, మృతిని బంధువుల మధ్య తోపులాట చోటుచేసుకుంది. దేవరకొండ సిఐ నాగభూషణరావు, డిండి సిఐ సురేష్ ఆందోళన కారులకు నచ్చజెప్పిన వినకపోవడంతో డ్రైవర్ను అదుపులోకి తీసుకున్నామని, న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. మృతదేహాన్ని దేవరకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నాగభూషణం తెలిపారు.

## గొర్రెల పంపిణీని వేగవంతం చేయాలి

- జీఎంపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్

నవతెలంగాణ-సూర్యాపేట




జిల్లాలో 3000 పైగా డీడీలు కట్టిన వారికి రెండో విడత గొర్ల ను నగదు బదిలీ ద్వారా పంపిణీ చేయాలని తెలంగాణ గొర్రెలు మేకల పెంపకందారుల సంఘం రాష్ట్ర కురుమల ప్రధాన కార్యదర్శి ఉడత రవీందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం స్థానిక ఎంవీఎన్ భవనంలో కడెం లింగయ్య అధ్యక్షతన ఆ సంఘం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గొల్ల కురుమలు అప్పులు తెచ్చి రెండవ విడతలో గొర్రెల కోసం డీడీలు కట్టి ఏండ్లు దాటుతున్నా అప్పులు పెరుగుతున్నాయే తప్ప నేటికీ గొర్ల పంపిణీ చేయలేదని ప్రభుత్వ పై మండిపడ్డారు.జిల్లాలో 7735 మందికి గొర్ల పంపిణీ జరగాలని కానీ గ్రామంలో 10 నుండి 15 మందిని మాత్రమే ఎంపిక చేసి పంపిస్తున్నారని విమర్శించారు.దీంట్లో కూడా ఎమ్మెల్యేలు జోక్యం చేసుకొని గ్రామాలలో ఎంపిక చేసిన క్రమసంఖ్య ప్రకారం పంపకుండా ఇష్టమొచ్చిన వారికి ఇవ్వాలని అధికారులపై ఒత్తిడి చేస్తున్నారని విమర్శించారు.వెంటనే ఈ విధానాన్ని ఉపసంహరించుకోవాలని, లేకుంటే ఎమ్మెల్యేల ఇండ్లు ముందు ధర్నాలకు దిగుతామని హెచ్చరించారు. దీనివల్ల గొల్ల కురుమల మధ్య అల్లర్లకు కారణమవుతున్నారని వెంటనే గొర్ల పంపిణీ లో ఎమ్మెల్యేల జోక్యం ఉండొద్దన్నారు.గొర్రెలు, మేకల పెంపకం దారుల గ్రామీణ సొసైటీలకు ఎన్నికలు జరగకుండా అధికారుల నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. వెంటనే ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చి ఎన్నికలు ఒకేసారి ఎన్నికలు జరపాలని డిమాండ్ చేశారు. గొర్రెలు మేకల మేత కోసం ప్రభుత్వ భూములు, చెరువులు, చెరువు శిఖలలో ఉన్న తుమ్మ చెట్లను కేటాయిస్తూ 1016, 599 జీవోలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వీరబోయిన రవి మాట్లాడుతూ గొర్రెలు, మేకలకు సంవత్సరానికి మూడుసార్లు వేయాల్సిన నట్టల మందులు నేటికీ వేయక పోవడం దురదృష్టకరమని ధ్వజమెత్తారు. తగినన్ని వైద్యశాలలు లేవని ఖాళీగా ఉన్న పశు వైద్య పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య, జిల్లా సహాయ కార్యదర్శి వినయ్ యాదవ్ ,జిల్లా ఉపాధ్యక్షులు కంచుగొట్ల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు గుండాల లింగయ్య, ఉప్పుల రమేష్, పిల్లి వీర మలయ్య, గుండాల పుల్లయ్య, జటంగి లింగయ్య, గోపనబోయిన రవి యాదవ్ పాల్గొన్నారు.

తె

- బిక్కేరు, మూసీ ఇసుక కోసమే ఎమ్మెల్యే అయ్యిండాలి
- రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మెన్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు సామేల్

నవతెలంగాణ-మోత్కూరు



రానున్న ఎన్నికల్లో తుంగతుర్తి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మెన్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు మందుల సామేల్ అన్నారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని ఆర్యవైశ్య భవన్ లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ కేడర్ పటిష్టంగా ఉందని,పార్టీ బలంగా ఉందన్నారు. ఉద్యమ నాయకునిగా, తుంగతుర్తి బిడ్డగా తనను కాదని సీఎం కేసీఆర్ 2014, 2018లో రెండుసార్లు బయటి ప్రాంతం వ్యక్తికి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చారని, అయినా తెలంగాణ బిడ్డగా, సీఎం కేసీఆర్ ఆదేశాలను ధిక్కరించకుండా, పార్టీ లైన్ దాటకుండా పని చేసి గెలిపించామని తెలిపారు. ఉప్పునూతల పురుషోతంరెడ్డి మొదలుకొని ఎందరో గొప్ప నాయకులు ఎమ్మెల్యేలుగా, ఎంపీలుగా ఉన్నాబిక్కేరు, మూసీ నదిలో ఎవరూ పిడికెడు ఇసుక ముట్టుకోలేదని, ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తి ఈ ప్రాంత వనరులు దోచుకుంటున్నారని, బిక్కేరు, మూసీలో వేల కోట్ల ఇసుక దోపిడీ చేస్తున్నారని, ఇసుక కోసమే ఎమ్మెల్యే అయినట్టుగా ఉందని విమర్శించారు. తాను బీఆర్ఎస్ పార్టీకి ఎక్కడా నష్టం చేయలేదని, మాదిగ సామాజికవర్గం బిడ్డగా ఈ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని చూసి జీర్ణించుకోలేకనే బీఆర్ఎస్‌ను వీడి మాజీ మంత్రిదామోదర్ రెడ్డి, ఎంపీ వెంకట్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ లో చేరానని తెలిపారు. తుంగతుర్తి ప్రజలకు బీఆర్ఎస్, ఎమ్మెల్యే నుంచి విముక్తి కల్పించేందుకు కాంగ్రెస్ కార్యకర్తలమంతా కలిసికట్టుగా పోరాడతామని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు పైళ్ల సోమిరెడ్డి, అవిశెట్టి అవిలిమల్లు, మండల, పట్టణ అధ్యక్షులు వంగాల సత్యనారాయణ, గుండగోని రామచంద్రు, కౌన్సిలర్లు కారుపోతుల శిరీష్‌శ్రీను, ఎర్రవెల్లిమల్లమ్మయాదయ్య, నాయకులు పన్నాల శ్రీనివాస్ రెడ్డి, కారుపోతుల వెంకట్, మండల, పట్టణ మహిళా అధ్యక్షురాళ్లు ముద్దం జయశ్రీ, అన్నెపు పద్మ మలిపెద్ది మల్లారెడ్డి, ఎండి.సమీర్, ఉయ్యాల అంజయ్య, గుండు శ్రీను, మెంట సురేష్, బందెల రవి తదితరులు పాల్గొన్నారు.

## జీపీ కార్మికులను మోసం చేసినందుకే మరో పోరాటం

- అక్టోబర్ 2 నుండి రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె
- జేఏసీ చైర్మెన్ చినపాక లక్ష్మీనారాయణ
- కలెక్టర్ డీపీఓలకు సమ్మె నోటీసులు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులకు 44 రోజుల సమ్మె సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేసినందుకే మరో పోరాటానికి కార్మికుల సిద్ధమయ్యారని తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ జిల్లా చైర్మెన్ చినపాక లక్ష్మీనారాయణ అన్నారు. సమ్మె నోటీసులు శనివారం అదనపు జిల్లా కలెక్టర్ పాటిల్ హేమంత కేశవ్, జిల్లా పంచాయతీ ఆఫీస్ ఏవోకు సమ్మె నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలన్ని పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం మోసం చేసినందు వల్లే కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 25, 26, 27 తేదీల్లో కలెక్టరేట్ ధర్నాలు, అక్టోబర్ 1 న చలో హైదరాబాద్ అప్పటికి స్పందించకపోతే అక్టోబర్ 2వ తేదీ నుండి నిరవధిక సమ్మెకు వెళ్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతపాక వినోద్ కుమార్, సీఐటీయూ జిల్లా నాయకులు పోలే సత్యనారాయణ, జేఏసీ జిల్లా నాయకులు పొన్న అంజయ్య, ఇరిగి ఎల్లేష్, కాసర్ల స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## మహిళా రిజర్వేషన్‌లో బీసీ, ఎస్సీ, ఎస్టీలకు 90 శాతం వాటా కేటాయించాలి



చండూరు:33 శాతం మహిళా రిజర్వేషన్‌లలో 90 శాతం బీసీ,ఎస్సి,ఎస్టీలకు 90 శాతం వాటా కెటాయించాలని ధర్మ సమాజ్ పార్టీ చండూరు మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం స్థానిక చౌరస్తాలో ధర్నా నిర్వహించి మహిళా రిజర్వేషన్ బిల్లు దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ధర్మ సమాజ్ పార్టీ మండల కన్వీనర్ లింగయన్ మహారాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీను మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ కొకన్వీనర్ శ్రీశైలం మహారాజ్ నాయకురాలు సంధ్య, నాయకులు రాజేష్, సుమన్, మహేష్, శంకర్ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## బీర్ల ఐలయ్యకు ఘన స్వాగతం



**నవతెలంగాణ -యాదగిరిగుట్ట రూరల్**

ఢిల్లీ పర్యటన ముగించుకొని శనివారం, రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ కు చేరుకున్న కాంగ్రెస్ ఆలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి బీర్ల ఐలయ్య కి ఆలేర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మాజీ ఉపసర్పంచ్ గుండ్లపల్లి భరత్ గౌడ్, యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు నరసింహ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# అంతా.. ఢిల్లీలో మకాం

**• సర్వేలే కీలకం • అభ్యర్థుల ఎంపికలో కర్ణాటక ఫార్ములా • కొలిక్కిరాని కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా, అభ్యర్థుల ప్రకటనపై పార్టీ వర్గాల్లో తీవ్ర చర్చ • ఆశావహులకు టిక్కెట్లు దక్కేనా?**

**నవతెలంగాణ-సూర్యాపేట**

శాసనసభ ఎన్నికల షెడ్యూలు ముంచుకొస్తున్నప్పటికి కాంగ్రెస్‌లో సీట్ల సర్దుబాటు కొలిక్కి రావడంలేదు.ఆ పార్టీలో సీట్లు ఆశిస్తున్నవారు ఢిల్లీలో మకాం వేసి ఫైరవీలు చేస్తున్నారు.ఎన్నికలకు ఆరు నెలలు ముందుగానే అభ్యర్థులను ప్రకటిస్తామని అధినాయకులు చెప్పినప్పటికీ అది మాత్రం అమలుకు నోచుకోవడం లేదు.ఇంకా అక్టోబర్ మొదటి వారంలో ఎన్నికల షెడ్యూల్ విడుదల అవుతుందనే ప్రచారం నెలకొంది.గత 2018 ఎన్నికల సమయంలో అభ్యర్థుల ప్రకటనను జాప్యం చేస్తూ ఎన్నికలకు 15 రోజుల ముందు ప్రకటించి పార్టీ నష్ట పోయిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం కూడా పట్టుమని రెండు నెలలు కూడా సమయం దొరకని పరిస్థితులలో అధిష్టానం మాత్రం అభ్యర్థుల ప్రకటన పట్ల ఇంకా నాన్చుడు జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ టికెట్లు ఆశిస్తున్న ఆశావహుల్లో మాత్రం టికెట్ ఎవరికి దక్కుతుందో అనే తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఇప్పటికే బిఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటించి ప్రచారంలో దూసుకెళు తున్నాయి.ఈ నేపథ్యంలో కాంగ్రెస్‌లో టికెట్ ఆశిస్తున్న ఆశావహులు ప్రచారం చేయడంపై సందిగ్ధంలో పడుతున్నారు.బీఆర్ఎస్‌ను ఢీ కొట్టేందుకు ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ టిక్కెట్ల వడపోతకే పరిమితమైంది. కొన్ని రోజుల నుండి టికెట్ల కేటాయింపులో కొలిక్కి రాకపోవడంతో ఆయా నియోజకవర్గాల్లో ఆశావహులకు నిరీక్షణ తప్పడం లేదు. ప్రధానంగా సూర్యాపేట స్థానం నుండి మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి రమేశ్‌రెడ్డి టికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు.అదేవిధంగా తుంగతుర్తిలో కాంగ్రెస్ నుండి అద్దంకి దయాకర్ ,వడ్డేపల్లి రవి, గుడిపాటి నర్సయ్య,జ్ఞానసుందర్,ప్రీతం తదితరులు టికెట్ కోసం పోరాడుతున్నారు.ఇక్కడ టిక్కెట్ కోసం 23 మంది దరఖాస్తులు చేయడం గమనార్హం.ఇకపోతే హుజూర్‌నగర్ నుండి నల్లగొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కోదాడ స్థానం నుండి పద్మావతి లు పోటీ చేయడం ఖాయమని తెలుస్తోంది.ఈ క్రమంలో ఢిల్లీలోని వార్ రూమ్‌లో అభ్యర్థుల వడ పోతను సీడబ్ల్యూసీ చేపట్టింది. ఇందులో ప్రధానంగా ఏఐసీసీ నియోజకవర్గాల్లో నాలుగు సంస్థలతో రహస్యంగా సర్వేలను చేయించినట్టు సమాచారం. ఇదిగాక సునీల్ కొనుగోలు సర్వేను కూడా పరిగణనలోకి తీసుకొని ఐదు సర్వేల్లో ప్రజలు అధికంగా ఎవరి పేరును సూచిస్తారో అతనికే టిక్కెట్ కేటాయించాలనే యోచనలో సీడబ్ల్యూసీ ఉన్నట్లు తెలుస్తోంది కాగా అభ్యర్థుల ఎంపిక కమిటీ లో ఉన్న సభ్యులు సూచిస్తున్న పేర్లు సర్వే రిపోర్టులో ఉన్నపేరుకు ట్యాలీ అయితే మాత్రం వెంటనే ఆ పేరును ఖరారు చేస్తున్నట్టు తెలిసింది. ఒకవేళ సర్వే కు వ్యతిరేకంగా మరో పేరును ప్రతిపాదిస్తే మాత్రం ఆ పేరును పెండింగ్ లో పెడుతున్నట్టు సమాచారం.కమిటీలో ముఖ్యులు మాత్రం కర్ణాటక ఎన్నికల్లో ఏవిధంగా అభ్యర్థులను ఎంపిక చేశారో ఆ 'ఫార్ములా' నే ప్రయోగిస్తున్నట్టు టిక్కెట్ ఆశిస్తున్న నాయకుడొకరు ఢిల్లీ నుండి నవ తెలంగాణ ప్రతినిధితో పేర్కొన్నారు. అదేవిధంగా వడపోతలో ఎలాంటి ఫైరవీలు నడవడం లేదని కేవలం సర్వేల మీదఆధారపడి సీడబ్ల్యూసీ కసరత్తులు చేస్తుందని చెప్పారు. ఈ క్రమంలోనే జిల్లాలోని సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాలకు సంబంధించి అభ్యర్థుల ఎంపిక కత్తిమీద సాములా మారిందని తెలుస్తోంది. కమిటీ సభ్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి లు మాత్రం తమకు అనుకూలంగా ఉన్న వారి కోసం టిక్కెట్ల కేటాయింపు పట్ల పట్టుబడుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. అదేవిధంగా రేవంత్ రెడ్డి కూడా తన వర్గుల కోసం తగ్గడం లేదని దీంతో వార్ రూమ్ లో వారి మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంటున్నట్టు తెలుస్తుంది. దీంతో సూర్యాపేట, తుంగతుర్తి అభ్యర్థుల ఎంపిక కొలిక్కి రావడం లేదని సమాచారం.వీరి వాగ్వివాదం నేపథ్యంలో మిగతా కమిటీ సభ్యులు సర్వే ఆధారంగా అభ్యర్థులను ఫైనల్ చేద్దామంటూ ఎంపికను పెండింగ్‌లో పెడుతున్నట్టు చర్చ నడుస్తోంది. కాగా మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి ఇప్పటికే ఢిల్లీలో ఉండగా తాజాగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి కూడా ఢిల్లీకివెళ్లారు.ఇరువురు కూడా ఢిల్లీలోనే ఉండి టిక్కెట్ కోసం తీవ్ర స్థాయిలో ప్రయత్నాలు చేస్తున్నారు. అదేవిధంగా తుంగతుర్తి నుండి టిక్కెట్ ఆశిస్తున్నా వారిలో కూడా కొందరు ఢిల్లీలోనే మకాంవేశారు. జిల్లాలోని ఆశావహులంతా ఢిల్లీకి చేరడంతో ఇక్కడి రాజకీయాలు వేడెక్కుతున్నాయి. ఇప్పటికే చాలామంది ఆశావహులు టిక్కెట్ల కోసం ఆశతో ఎదురు చూస్తున్నారు. కానీ అభ్యర్థుల పేర్లు ఫైనల్ కాకపోవడంతో నిరాశకు గురవుతున్నారు. కాంగ్రెస్ నాన్చుడు ధోరణి తీరుపై కార్యకర్తలు మండిపడుతున్నారు.కాగా ఈ నెల చివరిలో లేక అక్టోబర్ మొదటి వారంలో విడుదల కానున్న మొదటి జాబితాలో సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల పేర్లు ఉంటాయా లేదాఅనేది వేచి చూడాలి.

## 2014 ప్రగతి నివేదికలు సమర్పించాలి

**•కలెక్టర్ ఎస్.వెంకట్రావు**

**నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్**



2014 నుండి ఇప్పటివరకు జిల్లాలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై పూర్తి స్థాయిలో ప్రగతి నివేదిక తయారుచేసి అందించాలని కలెక్టర్ ఎస్ వెంకట్రావు అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2014 నుండి ఇప్పటివరకు జిల్లాలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల ప్రగతి నివేదికలు తయారుచేసి అందించాలని తెలిపారు. ఆసరా పెన్షన్ లో కేటగిరీల వారీగా లబ్దిదారుల వివరాలతో నివేదిక తయారు చేయాలని, రైతుబంధు, రైతు బీమా, రైతు రుణమాఫీ లబ్దిదారుల జాబితా, 24 గంటల ఉచిత విద్యుత్ పొందుతున్న రైతుల వివరాలు, సంక్షేమ శాఖల ద్వారా లబ్ధి పొందుతున్న లబ్దిదారుల జాబితా అందించాలని, జిల్లా సమగ్ర అభివృద్ధి ప్రగతి నివేదిక రూపొందించేందుకు అన్ని శాఖల అధికారులు సత్వరమే తమ శాఖల పూర్తి వివరాలను సమర్పించాలని తెలిపారు. ఎలాంటి పొరపాట్లు, తప్పులు లేకుండా ఖచ్చితమైన సమాచారంతో నివేదిక అందించాలని, ఏదైనా సమాచారం కోసం జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారిని సంప్రదించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సీహెచ్ ప్రియాంక, జిల్లా అదనపు కలెక్టర్ అనిల్ రెవెన్యూ వెంకట్‌రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తా

**•ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి**

**నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్**



స్వాములవారి లింగోటం, పంతంగి గ్రామాలలో శనివారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పర్యటిస్తూ పలు అభివృద్ధి పనులను రూ.కోటి యాభై లక్షల రూపాయలతో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ, సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఎస్సీ,బీసీ కమ్యూనిటీ హాల్స్,పద్మశాలి భవనాలకు శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో ప్రతి ఒక్క గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ ప్రభుత్వాన్ని మరొకసారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఊరంతా కలియ తిరుగుతూ ప్రతి సమస్యను తెలుసుకుంటూ ముందుకు సాగారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ గ్రామపంచాయతీ కార్మికులతో చాయ్ తాగుతు గడిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్, పీఏసీఎస్ చైర్మెన్ చింతల దామోదర్ రెడ్డి, వైస్ చైర్మెన్ చెన్నగోని అంజయ్య గౌడ్,ఢిల్లీ మాధవరెడ్డి,బొడిగె ఆనంద్ గౌడ్,పిట్టల శంకరయ్య, బాతరాజు మహేష్,యాదయ్య,ఢిల్లీ జనార్దన్ రెడ్డి, మహేందర్ నాథ్,రమేష్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## వేముల వీరేశం కాంగ్రెస్‌లో చేరిక 27కు వాయిదా



కాంగ్రెస్‌లో చేరిన వీరేశం అనుచర వర్గం

**•కాంగ్రెస్‌లో చేరిన వీరేశం అనుచర వర్గం**

**నవతెలంగాణ-నార్కట్‌పల్లి/నకిరేకల్**

నకిరేకల్ మాజీ శాసనసభ్యులు వేముల వీరేశం బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ గూటికి చేరుతున్న తరుణంలో శనివారం న్యూఢిల్లీలో కాంగ్రెస్ పార్టీలో చేరాల్సి ఉండగా అనివార్య కారణాల వల్ల ఈనెల 27 బుధవారానికి వాయిదా పడిందని వేముల వీరేశం నవతెలంగాణకు తెలిపారు. ప్రస్తుతం ఆయన ఢిల్లీలో ఉండి నవతెలంగాణతో ఫోన్లో మాట్లాడారు.

నకిరేకల్ మాజీ శాసనసభ్యులు వేముల వీరేశం కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు రంగం సిద్ధం అయిన తరుణంలో ఆ పార్టీ అధిష్టానం అందుబాటులో లేకపోవడంతో తాత్కాలికంగా వాయిదా పడిన తరుణంలో ఆయనతో పాటు ఢిల్లీకి వెళ్లిన ఆయన అనుచర వర్గం రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు, ఎంపీ రేవంత్ రెడ్డి శనివారం ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ కండువగప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మాజీ జెడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్య, మాజీ సర్పంచ్ పుల్లెంల అచ్చాలు తొండ్ల యి సర్పంచ్ బింగి కొండయ్య, వేముల నరసింహ, సట్టు సత్తయ్య ,బింగి మహేష్, గడ్డం పశు పతి, నల్ల వెంకన్న, వీరా అర్జున్‌రెడ్డిలతోపాటు 300 మంది ఉన్నారు.

# నాగార్జునసాగర్ అసెంబ్లీ నియోజకవర్గం ముఖచిత్రం

**• రెండు పర్యాయాలు టీడీపీలో..ఐదు పర్యాయాలు కాంగ్రెస్‌లో జానారెడ్డి గెలుపు • ఈసారి గెలుపెవరిదో**

**నవతెలంగాణ-పెద్దవూర**

నల్లగొండ జిల్లాలోని 12 అసెంబ్లీ నియోజకవర్గాలలో నాగారర్జున సాగర్ ఒకటి. 2007లో చేయబడిన నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ ప్రకారము ఈ నియోజకవర్గం 5 మండలాలు ఉన్నాయి.

నియోజకవర్గం పరిధిలోని మండలాలు గుర్రమ్‌పోడ్, పెద్దవూర, అనుముల, త్రిపురారం, నిడమానూరు మండలాలు ఉన్నాయి. తెలంగాణ ఏర్పడిన తరువాత తిరుమలగిరిసాగర్, మాడుగులపల్లి మండలం లోని 10 గ్రామాలు కలిశాయి.

**2009 ఎన్నికల్లో అత్యధికంగా 20 మంది పోటీ**

2009 శాసనసభ ఎన్నికలలో సాగర్ నియోజకవర్గం నుండి అత్యధికంగా 20 మంది పోటీలో ఉన్నారు. అందులో తెలుగుదేశం పార్టీ తరపున తేరా చిన్నపరెడ్డి, కాంగ్రెస్ పార్టీ తరపున కుందూరు జానారెడ్డి, ప్రజారాజ్యం నుండి రామచంద్రనాయక్, బీజేపీ అభ్యర్థిగా శ్రీనివాస్ యాదవ్, లోక్‌సత్తా తరపున టీ.రజనీకాంత్ పోటీచేశారు.

1 .కుందూరు జానారెడ్డి కాంగ్రెస్ 67,958
2. తెర చిన్నప్పరెడ్డి టీడీపీ 61,744
3. ఇస్లావత్ రామచందర్ నాయక్ ప్రజారాజ్యం పార్టీ 8,600
4. కట్టా యాదయ్య బహుజన్ సమాజ్ పార్టీ 4,639
5. బొలిగొర్ల శ్రీనివాస యాదవ్ బీజేపీ 1,773
6. చెరక మల్లికార్జున గౌడ్ బీసీ యునైటెడ్ ఫ్రంట్ 1,229
7. జీ. రతన్ కుమార్ స్వతంత్ర 1,180
8. నిమ్మల ఇందిర స్వతంత్ర 992
9. ధనవత్ శ్రీనివాస నాయక్ స్వతంత్ర 867
10. వడ్లమూడి సౌదామిని స్వతంత్ర 754
11. తేర రజనీకాంత్ లోక్ సత్తా పార్టీ 713
12. పీ. రామలింగారెడ్డి పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా 633
13 .జూలకంటి వెంకటేశ్వరరెడ్డి స్వతంత్ర 582
14. జక్కుల చిననరసింహ స్వతంత్ర 495
15. ఉడుతూరి విష్ణువర్ధన్ రెడ్డి స్వతంత్ర 450
16. జక్కుల వెంకటేశ్వర్లు స్వతంత్ర 434
17. మాలోతు కోట్యానాయక్ ప్రజాశాంతి పార్టీ 392
18. గంటెకపు వెంకటయ్య స్వతంత్ర 374
19. కనకరాజు సామేలు స్వతంత్ర 333
20. విరిగినేని అంజయ్య స్వతంత్ర 272

ఓట్లు లభించాయి.

**నియోజకవర్గ ప్రముఖులు..**

**కుందూరు జానారెడ్డి రాజకీయ రంగ ప్రవేశం**

నాగార్జున సాగర్ నియోజక వర్గ ప్రముఖులు కుందూరు జానారెడ్డి అప్పట్లో చలకుర్తి నియోజక వర్గగంగా 1975లో రాజకీయరంగ ప్రవేశం చేసిన జానారెడ్డి, 1983, 1985, 1989, 1999, 2004, 2009, తర్వాత తెలంగాణ ఏర్పాటైన తరువాత 2014 లో విజయం సాధించారు.

1978లో జయప్రకాశ్ నారాయణ్ స్ఫూర్తితో జనతాపార్టీ తరపున పోటీచేసి నిమ్మల రాములు చేతిలో ఓడిపోయాడు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తరువాత ఆ పార్టీలో చేరి 1985లో రాష్ట్ర శాసనసభకు ఎన్నికయ్యాడు. 1988లో తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేసి ప్రత్యేకంగా తెలుగునాడు పార్టీ స్థాపించాడు. ఆ మరుసంవత్సరమే తెలుగునాడును కాంగ్రెస్ పార్టీలో విలీనం చేసి, కాంగ్రెస్ తరపున పోటీచేసి శాసనసభకు ఎన్నికైనాడు. 1994లో కాంగ్రెస్ తరపునే పోటీచేసి రామ్మూర్తి యాదవ్ చేతిలో పరాజయం పొందినాడు. ఆ తరువాత 1,999 నుంచి నాగార్జున సాగర్ నియోజకవర్గంగా ఏర్పాటైంది. 1999నుంచి 2004 ఎన్నికలలో విజయం సాధించి రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రిపదవులు పొందినాడు. గతంలో సినిమాటోగ్రఫీ, వ్యవసాయ శాఖ మంత్రిగా పనిచేసిన జానారెడ్డి ప్రస్తుతం మాజీ మంత్రిగా కొనసాగుతున్నారు.

**పెద్దవూర నియోజకవర్గం ఉన్నప్పుడు**

1962 లో సీపీఐ నుంచి పీ. పర్వతరెడ్డి, కాంగ్రెస్ నుంచి జీ.ఎస్‌రెడ్డి పోటీ చేయగా పర్వతరెడ్డి 2,292 స్వల్ప మెజారిటీతో గెలిచారు. ఆతరువాత చలకుర్తి నియోజకవర్గంగా ఏర్పాటు చేసిన తరువాత 1967 లో ఇండిపెండెంట్‌గా నిమ్మల రాములు, సీపీఐ(ఎం) నుంచి ఎం. ఆదిరెడ్డి పోటీచేయగా నిమ్మల



రాములు 6,656 తేడాతో గెలిచారు. 1972లో కాంగ్రెస్ నుంచి నిమ్మల రాములు, ఇండిపెండెండ్‌గా ఎం. ఆదిరెడ్డి పోటీచేయగా నిమ్మల రాములు 12,896 మెజార్టీ సాధించారు. 1978లో కాంగ్రెస్ నుంచి నిమ్మల రాములు, జనతా పార్టీనుంచి కుందూరు జానారెడ్డి పోటీచేయగా నిమ్మల రాములు 14,177 మెజార్టీ సాదించారు. 1983 లో టీడీపీ నుంచి కుందూరు జానారెడ్డి, కాంగ్రెస్ నుంచి నిమ్మల రాములు పోటీ చేయగా జనారెడ్డి 5,930 మెజార్టీ సాధించారు.

1985 లో టీడీపీ నుంచి కుందూరు జనారెడ్డి, కాంగ్రెస్ నుంచి డీఆర్ నాయక్ పోటీచేయగా జానారెడ్డి 28,889 మెజార్టీ సాదించారు. 1989లో కాంగ్రెస్ నుంచి జానారెడ్డి, టీడీపీ నుంచి గోపగాని నరసయ్య పోటీ చేయగా జనారెడ్డి 15,069 మెజారిటీ సాదించారు. 1994 లో టీడీపీ నుంచి గుండెబోయిన రామ్మూర్తి యాదవ్, కాంగ్రెస్ నుంచి జానారెడ్డి పోటీచేయగా రామ్మూర్తి యాదవ్ 2,621 స్వల్ప మెజారిటి సాదించారు. 1999 లో కాంగ్రెస్ నుంచి జానారెడ్డి, టీడీపీ నుంచి రామ్మూర్తియాదవ్ పోటీ చేయగా జానారెడ్డి 20,664 ఓట్లు మెజారిటి సాదించారు. 2004లో కాంగ్రెస్ జానారెడ్డి, టీడీపీ నుంచి రామ్మూర్తి యాదవ్ పోటీ చేయగా జానారెడ్డి 28,772 మెజారిటి సాదించారు. ఆతరువాత 2009 లో చలకుర్తి రద్దుచేసి నాగార్జున సాగర్ నియోజకవర్గం ఏర్పాటు చేశారు. అప్పుడు జరిగిన ఎన్నికలో కాంగ్రెస్ నుంచి జానారెడ్డి, టీడీపీ నుంచి తేర చిన్నపరెడ్డి పోటీ చేయగా జనారెడ్డి 6,214 స్వల్ప మెజారిటీ వచ్చింది. 2014 లో కాంగ్రెస్ నుంచి జానారెడ్డి టీఆర్ఎస్ నుంచి నోముల నరసిమ్మయ్య పోటీ చేయగా జనారెడ్డి 16,467 మెజారీటి సాదించారు. 2021 లో కాంగ్రెస్ నుంచి జానారెడ్డి, టీఆర్ఎస్ నుంచి నోముల నరసింహ్మయ్య పోటీ చేయగా నరసింహ్మయ్య 7,171మెజారిటీ సాదించారు. 2021ఉప ఎన్నికలో టీఆర్ఎస్ నుంచి నోముల భగత్, కాంగ్రెస్ నుంచి జానారెడ్డి పోటీచేయగా భగత్ 18,872 మెజార్టీ సాధించారు. మొత్తంగా జనారెడ్డి కాంగ్రెస్‌లో ఐదు సార్లు, టీడీపీలో రెండు సార్లు విజయం సాధించిగా నాలుగు సార్లు ఓటమి పాలయ్యారు.

**2023లో ఓటర్లు మండలాల వారీగా**

నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గంలో మొత్తం 2 లక్షల 22 వేల 845 ఓటర్లున్నారు. వీళ్లలో 1,09,907 మంది పురుషులు కాగా, 1,12,938 మంది మహిళా ఓటర్లున్నారు. నియోజకవర్గంలో మొత్తం ఏడు మండలాలున్నాయి. గుర్రంపోడు, పెద్దవూర, తిరుమలగిరి సాగర్, మాడుగులపల్లి, నిడమనూరు, అనుముల, త్రిపురారం మండలాల పరిధిలో నాగార్జునసాగర్ నియోజకవర్గం విస్తరించి ఉంది.

**మండలాల వారిగా ఓటర్లు**

గుర్రంపొడు మండలంలో మొత్తం 50బూతులు, 35 వేల 804 మంది ఓటర్లు ఉండగా అందులో పురుష ఓటర్లు 17,869, మహిళా ఓటర్లు 17,933 ఇతరులు ఇద్దరు ఉన్నారు. పెద్దవూర మండలంలో 54 బూతులు మొత్తం ఓట్లు 44 వేల 121అందులో పురుషులు 21,659 మహిళలు 22,453, ఇతరులు నలుగురు ఉన్నారు. తిరుమలగిరి మండలంలో 44 బూతులు మొత్తం 32 వేల 370మంది ఓటర్లున్నారు. అందులో పురుషులు 16,225, మహిళలు16,143 ఇతరులు ఇద్దరు ఉన్నారు. అనుముల మండలంలో 44 బూతులు మొత్తం ఓట్లర్లు 34 వేల 839, ఇతరులు ముగ్గురు ఉన్నారు. నిడమనూరు మండలంలో 47 బూతులు మొత్తం ఓట్లు 34 వేల 464 మంది ఓటర్లు ఉన్నారు. మాడుగులపల్లి మండలంలోని పది గ్రామాలు సాగర్ నియోజకవర్గం పరిధిలోకి వస్తాయి. ఈ గ్రామాలన్నింటిలో కలిపి 7 వేల 225 ఓటర్లు ఉన్నారు. త్రిపురారం మండలంలో 48 బూతులు మొత్తం 33 వేల 842 మంది ఓటర్లు ఉండగా అందులో పురుషులు 17,079, మహిళలు 17,339 మంది, ఇతరులు ఒక్కరు ఉన్నారు. మొత్తం మీద 3031 మంది మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారు. ఇంతవరకు జరిగిన ఎన్నికలో జనారెడ్డి 5 సార్లు కాంగ్రెస్, రెండుసార్లు టీడీపీలో విజయం సాధించారు. నాలుగు సార్లు ఓటమి పాలయ్యారు. ఒకసారి గుండెబోయిన రాంమూర్తి యాదవ్, నోముల నరసింహయ్య, ప్రస్తుతం నోముల భగత్ ఎమ్మెల్యేగా ఉన్నారు. ఈసారీ 2023 నియోజకవర్గంలో ఏ పార్టీ పాగా వేస్తుందో వేచి చూడాల్సిందే.



## గణేష్ ఉత్సవాల్లో .. ఎమ్మెల్యే భాస్కర్‌రావు

**మిర్యాలగూడ:**వినాయక చవితిను పురస్కరించుకొని శనివారం పట్టణంలోని శాంతినగర్, సుందర్ నగర్లలో నిర్వహించిన గణేష్ ఉత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు మున్సిపల్ చైర్మెన్ తిరునగర్ భార్గవ్ పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు చేశారు అన్నదాన కార్యక్రమం చేపట్టారు అనంతరం కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా అద్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బి.ఆర్.ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు యం.డి సాదేఖా బేగం ఖాదర్, ఉదయ్ భాస్కర్, వార్డ్ అద్యక్షులు గుండేబోయిన నరేష్, గంగుల భిక్షం, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**చెక్కులు పంపిణీ**

సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను శనివారం ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు లబ్దిదారులకు అందజేశారు. పేదల మెరుగైన వైద్యం పొందినందుకు సీఎం సహాయనిధి ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అశోక్, యాలాద్రి తదితరులు పాల్గొన్నారు.



## బొడ్డు శ్రీను మృతి బాధాకరం

**చింతపల్లి:**చింతపల్లి మండలం నసర్లపల్లి గ్రామానికి చెందిన బొడ్డు శ్రీను మృతి బాధాకరమని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం నసర్లపల్లి గ్రామంలో బొడ్డు శ్రీను మృతదేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి 8 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆయన వెంట బీఆర్ఎస్ చింతపల్లి మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, సర్పంచ్ల పోరం అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రచార కార్యదర్శి వింజమూరి రవి, బిఆర్ఎస్ నాయకులు పూల యాదయ్య,సిమర్ల కృష్ణ యాదవ్, ఉప సర్పంచ్ తిరుగుళ్ల శ్రీనయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏ గ్రామ పంచాయతీ పరిధిలో కురుమేడు గేటు..?

•సమస్యలపై విన్నవించిన, పరిష్కారం చేయని సర్పంచులు, అధికారులు

**నవతెలంగాణ-చింతపల్లి**



అన్ని ఉన్నా అల్లుడు నోట్లో శని ఉన్నట్లు... కురుమేడు గేటు నూతన గ్రామపంచాయతీల విభజనలో మూడు ముక్కలాట అయింది. గత రెండు పర్యాయాలు(10) కురుమేడు గేటు పదో వార్డుగా పరిగణలోకి వచ్చింది. కానీ నూతన గ్రామపంచాయతీలో భాగంగా కురుమేడి గేటు వ్యాపార సముదాయంగా ఉన్నప్పటికీ గేటు కొంత భాగం గొల్లపల్లి గ్రామపంచాయతీకి.. మరికొంత భాగం కురుమేడు గ్రామపంచాయతీకి... మిగిలిన భాగం ప్రశాంతి తండా గ్రామపంచాయతీలో కలిసింది. ఇదిలా ఉండగా షాపులో టాక్సీలు మాత్రం గొల్లపల్లి, కురుమేడు, గ్రామ పంచాయతీల కార్యదర్శిలు వసూలు చేస్తున్నారు. కురుమేడు గేటు మీద ఉన్న ప్రజలు మాత్రం ఏ సర్పంచి పరిధిలోకి వెళ్లాలో ఏ గ్రామ పంచాయతీ వెళ్ళాలో తెలియని తోచని స్థితిలో ఉన్నారు. అక్కడి ప్రజలు మాత్రం వీధిలైట్ల కోసం ఎల్ఈడీ బల్బుల కోసం పలుమార్లు మొరపెట్టిన ఎవరు పట్టించుకునే నాధుడే కరువయ్యాడని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి గ్రామ పంచాయతీకి తడి చెత్త ,పొడి చెత్త, సేకరించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీకి ఒక ట్రాక్టర్ ఇవ్వగా ఏ సమయానికి ఎవరు వస్తారో... ఎవరు రారో అని ప్రజలు అయోమయంలో పడ్డారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి మంచినీళ్ల తీసుకువచ్చి ఆడబిడ్డల కన్నీళ్లు తుడిసిందని మురిసే సమయానికి నీళ్ల పెట్టే నాధుడే కరివేడని వారు వాపోతున్నారు. గత 20 రోజుల నుండి కురుమేడి గేటు మీద ఉన్న ఐమాక్స్ లైట్లు వెలగకపోవడం గొల్లపల్లి పోయే రోడ్డులో చిమ్మ చీకట్లో కాలినడకన వెళ్లే ప్రయాణికులు వెలుగు లేక విష పురుగుల బారిన పడతామని భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇదిలా ఉండగా కురుమేడు గేటు చింతపల్లి మండలానికి 10 కిలోమీటర్ల దూరంలో, మాల్ పట్టణానికి 10 కిలోమీటర్ల దూరంలో ఉన్నప్పటికీ మాలో చింతపల్లి మధ్యలో కురుమేడు గేటు చుట్టు ప్రక్కల గ్రామాలకు సెంట్రల్ అవుతుందని అక్కడ నుండే హైదరాబాద్ నాగార్జునసాగర్‌కి వెళ్లాలన్న చుట్టుపక్కల గ్రామాల వారు వచ్చి అక్కడ నుండే ప్రయాణం చేస్తారని గేటును అభివృద్ధిపరిచే నాధుడే కరువయ్యాడని ప్రజలు ఆరోపిస్తున్నారు. హైదరాబాద్ వెళ్లాలంటే రంగారెడ్డి జిల్లాలోని మాడుగుల మండలంలోని గ్రామపంచాయతీలైన ఆర్కపల్లి, శుద్ధపల్లి, క్రొత్త బ్రాహ్మణపల్లి, పాత బ్రాహ్మణపల్లి, ఇర్విన్, కొత్తపల్లి, చౌళ్లగుట్ట తండా, మాడుగుల, నర్సాయపల్లి తదితర గ్రామపంచాయతీ నుండే కాకుండా నల్గొండ జిల్లాలోని చింతపల్లి మండలం లోని గొల్లపల్లి, ఉమ్మాపురం, చాకలిసేరి పల్లి, తక్కల్లపల్లి తదితర గ్రామపంచాయతీలోని ప్రజలు కురుమేడు గేటు వద్దకు వచ్చి హైదరాబాద్ మరియు నాగార్జునసాగర్ తదితర ప్రాంతాలకు బస్సులలో ప్రయాణం చేస్తారు. కురుమేడి గేటు ఇన్ని ప్రాంతాలకు నడిబొట్టున ఉన్నటువంటి ప్రదేశాన్ని అభివృద్ధి పరచకుండా వీధిలైట్లు వేయకుండా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచులు చోద్యం చూస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీ ఓట్లల్లో మాత్రం ఇంటింటికి వచ్చి ఓట్లు అడుగుతారే తప్ప ప్రజా సంక్షేమాన్ని ఎవరు పట్టించుకోకపోవడం చాలా బాధాకరం అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కురుమేడు గేటు మీద ఉన్న వీధిలైట్లు, డ్రైనేజీ, ట్రాన్స్‌ఫార్మర్ల సమస్య తక్షణమే పరిష్కరించాలని కోరుతున్నారు.

**సర్పంచ్ కి సమస్యలు చెప్పాలో తెలియడం లేదు**

**అనంతుల నాగరాజు**



కురుమేడి గేటు పైన ఉన్న హైమాక్స్ లైట్లు గత 20 రోజుల నుండి వెలగడం లేదని ఎవరికి చెప్పినా స్పందించలేదని తక్షణమే ఐమాక్స్ లైట్లు వేయాలని కోరారు.

**వీధిలైట్లు లేకపోవడం బాధాకరం**

**దండేటికార్ నరేష్**



వినాయక చవితి నవరాత్రులు ఉత్సవాల్లో భాగంగా వీధిలైట్లు లేకపోవడం చాలా బాధాకరం. వీధిలైట్లు లేక గొల్లపల్లి, ప్రశాంతపురి తండా కు నడిచి వెళ్లాలంటే విష పురుగుల తోటి వర్షం పడితే గుంతలు గుంతలు గా ఉన్న రోడ్లలో వెళ్లాలంటే చాలా ఇబ్బంది కరంగా ఉందని తక్షణమే అధికారులు స్పందించి వీధిలైట్లు వేయాలని కోరారు.

**సమస్య లేకుండా చేయండి**

**చిక్కొండ భాస్కర్**



రెండు జిల్లాల మధ్యలో ఉన్నటువంటి కురుమేడు గేటును అభివృద్ధి పరచకపోవడం చాలా బాధాకరం. హైదరాబాద్ నాగార్జునసాగర్ రహదారి పైన ఉన్నటువంటి కురుమేడు గేటు వ్యాపారుల సముదాయమైనప్పటికీ అభివృద్ధి పరచకపోవడం సీసీ లైట్లు ఏర్పాటు చేసి, విద్యుత్ సమస్యలు లేకుండా చేయాలని పై అధికారులను కోరుతున్నాను.

**సమస్యను పరిష్కరించండి**

**దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు గాదరి జంగయ్య**



అన్ని విధాల వనలు ఉన్నప్పటికీ అభివృద్ధి చేసే నాధుడే కరువయ్యాడని బిజెపి నల్గొండ జిల్లా దళిత మోర్చా అధ్యక్షుడు అన్నారు. ఉమ్మడిగా ఉన్నప్పుడు ఒకే గ్రామపంచాయతీ కింద ఉండేదని గ్రామ పంచాయతీల విభజన తర్వాత మూడు గ్రామ పంచాయతీ పరిధిలోకి వెళ్లిందని ఈ యొక్క సమస్యను పై అధికారులు తక్షణమే పరిష్కరించాలని కోరారు.



## క్రీడా ప్రాంగణాలు, గ్రామపంచాయతీ భవనాలకు స్థలాలు గుర్తించాలి

•కలెక్టర్ కర్ణన్

**నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్**

గ్రామాలలో పెండింగ్లో ఉన్న తెలంగాణ క్రీడా ప్రాంగణాలు, గ్రామపంచాయతీ భవనాలకు స్థలాలను గుర్తించాలని తహసిల్దార్లను జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించి ఎన్నికలు, ధరణి, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఇండ్ల పట్టాల పంపిణీ, తెలంగాణ క్రీడా ప్రాంగణాలు, గ్రామపంచాయతీ బిల్డింగ్ లు, 58, 59 జీవోలు తదితర అంశాలపై తహసీల్దార్ల తో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తహసిల్దారులు, రెవెన్యూ సిబ్బంది ఎన్నికల పనులతో పాటు ఇతర అభివృద్ధి సంక్షేమ పనులు పట్ల శ్రద్ధ వహించాలన్నారు. విధుల పట్ల ఏమాత్రం అలసత్వం వహించినా తగు చర్యలు తీసుకుంటామన్నారు. ధరణికి సంబంధించిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ కింద ఆర్థిక సహాయం లబ్ధిదారులకు వెంటనే అందజేయాలన్నారు. అర్హులైన వారికి ఇండ్ల పట్టాలు పంపిణీ చేయాలన్నారు. అదేవిధంగా 58, 59 జీవోల ప్రకారం స్థలాలను రెగ్యులర్ చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, ఆర్.డి. ఓ .లు రవి, శ్రీరాములు, చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

## 26న చాకలి ఐలమ్మ జయంతి

**నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్**

ఈనెల 26న ఉదయం 10:30 గంటలకు జిల్లా కేంద్రంలోని సాగర్ రోడ్డులో గల చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్ వి. కర్ణన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ కుల సంఘాల నాయకులతో చాకలి ఐలమ్మ కాంస్య విగ్రహానికి పూలమాల అలంకరణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. కావున జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గానికి చెందిన అధ్యక్ష కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



## టీఎస్పీఎస్సీ బోర్డును తక్షణమే రద్దు చేయాలి

**నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్**

గ్రూప్ 1 పరీక్షను సక్రమంగా నిర్వహించకుండా పరీక్ష రద్దుకు కారణమైన టీఎస్పీఎస్సీ బోర్డును రద్దు చేయాలని, టిఎస్పిఎస్సి చైర్మన్ ను తక్షణమే అరెస్టు చేయాలని బీఎస్పీ నల్లగొండ నియోజక వర్గ ఇన్చార్జ్ కొల్లోజు వినోదాచారి డిమాండ్ చేశారు. గ్రూప్ వన్ పరీక్ష రద్దును నిరసిస్తూ శనివారం జిల్లా కేంద్రంలోని గ్రంథాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఎస్పిఎస్సి మొదటి నుంచి వైఫల్యాలు చెందుతూ నే ఉందన్నారు. రాష్ట్రంలో రెండుసార్లు పరీక్ష రద్దయిందని టిఎస్పిఎస్సి రాష్ట్రంలోని నిరుద్యోగుల పట్ల శాపం గా మారిందని ఆరోపించారు. ఇప్పటికైనా కొత్త కమిషన్‌ను ఏర్పాటు చేసి పరీక్షను నిర్వహించాలన్నారు.



## కొండమల్లేపల్లి శాలివాహన కన్వీనర్ల కమిటీ ఎన్నిక

**నవతెలంగాణ-కొండమల్లేపల్లి**

కొండమల్లేపల్లి మండల కుమ్మర్ల శాలివాహన సంఘం మండల కన్వీనర్ల కో కన్వీనర్ కమిటీ ని శనివారం కొండమల్లేపల్లి పట్టణంలోనీ సాయి కృప ఫంక్షన్ హాల్ లో ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మండల కన్వీనర్ గా ఏరుకొండ రాము, కన్వీనర్ గా మేడిపల్లి జంగయ్యను మరియు యువజన సంఘం కన్వీనర్ గా నెల్లికంటి గోపి, కో కన్వీనర్ గా బొడ్డుపల్లి అంజిలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్నికైన వారికి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, బొడ్డుపల్లి ఎల్లయ్య, నీలకంఠం రాములు, మాడుగుల యాదగిరి, బొడ్డుపల్లి సైదులు, బొడ్డుపల్లి శంకర్, ఎలిమినేటి సాయి, దశరథం, ముత్యాలు, శ్రీధర్, వెంకటయ్య ,రాంబాబు, శ్రీను, కోటయ్య తదితర కుమ్మరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది

ఎమ్మెల్యే నోముల భగత్

**నవతెలంగాణ -పెద్దవూర**

ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని ఎమ్మెల్యే నోముల భగత్ శనివారం సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో బోధన చేస్తున్న 50 మంది ఉత్తమ ఉపాధ్యాయులను హాలియాలోని లక్ష్మీనరసింహ గార్డెన్ లో నోముల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నోముల భగత్ ఉపాధ్యాయులను సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువు ద్వారా ఎదిగిన ప్రతి వ్యక్తి ఒక ఉపాధ్యాయుని చేతిలో పెరిగినవాడని అన్నారు .తెలంగాణ రాష్ట్రాన్ని విద్యతోపాటు అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళుతున్న సత్తా ఉన్న నాయకుడు సీఎం కేసీఆర్ అనిఅన్నారు .తన తండ్రి నోముల నర్సింహయ్య ఆశయ సాధన కోసం పేద విద్యార్థులను తీర్చి దిద్దిన అధ్యాపకులను గౌరవించుకున్నప్పుడే వాళ్లకు గౌరవం ఇచ్చినట్లు అవుతుందన్నారు. ఈ కార్యక్రమం లో జడ్పి వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, జడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, ఎంపీపీ బొల్లం జయమ్మ, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కర్ణ బ్రహ్మారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్, మార్కెట్ డైరెక్టర్ లు సురభి రాంబాబు, కాశీం, పి ఆర్ టి యు నియోజకవర్గ ప్రతినిధి మంచికంటి మధు, పి ఆర్ టి యు తెలంగాణ కృష్ణారెడ్డి, తపస్ గుర్రం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం

**నవతెలంగాణ-చండూరు**

చండూర్ మండలంలోని శిరిదేపల్లి గ్రామానికి చెందిన బొల్లం మారమ్మ అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం సాయంత్రం మరణించారు. గ్రామంలోని కార్యకర్తల ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సూచన మేరకు భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు గుర్రం వెంకట్ రెడ్డి పూల మాల వేసి నివాళు లర్పించి కుటుంబ సభ్యులను పరమార్శించి మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పంపించిన రూ.10 వేల ఆర్థిక సాయాన్ని కుటుంబ సభ్యలకు అందజేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి బొల్లం శ్యామ్ సుందర్, అన్నేపాక లక్ష్మయ్య, బొల్లం ఆంజనేయులు, బొల్లం స్వామి, బొల్లం లచ్చయ్య,బొల్లం సైదులు, కర్నాటి పరమేష్ తదితరులు ఉన్నారు.